Barcode : 2020010004714
Title - china_japan
Author - garimalle sathyanarayana
Language - telugu
Pages - 96
Publication Year - 1937
Barcode EAN.UCC-13
2020010004714

చవులా ప్రచురణశాఖ. నెం 3 వ.

# చీనా-జపాను

గరిమెళ్ల సత్యనారాయణ బి. ఏ.
గ్రంథకర్త.

**1937**

హిందూస్థాన్ పబ్లిషింగు కంపెనీ లిమిటెడ్.,

రాజమండ్రి

పబ్లిషర్సు

[ వెల రు. **0-4-0.**

# విషయసూచిక

## చైనా


1. పాశ్చాత్యజాతులతో ప్రథమసంబంధము ... 1
2. సమృద్ధిలో దారిద్ర్యము ... ... 4
3. జాతీయప్రభుత్వస్థాపనము ... ... 6
4. ఫ్రూహానులో కమ్యూనిష్టుప్రభుత్వము ... 11
5. కాంటనులో కమ్యూనిష్టుప్రభుత్వము ... 14
6. బూర్జువా, కమ్యూనిష్టుకలహములు 1928—36. 17
7. జపాను ప్రతికూలపక్షములు ... ... 23


## జపాను


1. ఆధునికజపాను ... ... ... 35
2. చీనామీద కన్ను ... ... 46
3. చీనాలో విజయములు ... ... 53
4. మంగోలియా చరిత్ర ... ... 57
5. చీనాలో చియాంగ్‌కాయ్ సంకల్పములు ... 61
6. పాశ్చాత్యప్రభుత్వముల వైఖరి ... 65
7. 1937 లో చీనాతో యుద్ధము ... 67
8. చైనాసమస్య (1 వ అనుబంధము) ... 69
9. ఉన్నవి, లేనివి 2 వ (అనుబంధము) ... 77

# పీ ఠి క

---

భరతఖండమునకు సన్నిహితజ్ఞాతులనదగు చీనా, జపాను దేశముల ఆధునిక సంగ్రహ చరిత్రముల నెఱుగవలసిన ఆవశ్యకత ఆంధ్రుల కెంతయూ గలదు. ఇందుకై శ్రీ గరిమెళ్ల సత్యనారాయణగారిని మేముకోరగా, వారు ఈపొత్తము వ్రాసి మాకొసంగినందు కెంతయు కృతజ్ఞులము.

శ్రీయుత సత్యనారాయణగారిని ఆంధ్రులకు పరిచయము చేయవలసినంత అభాగ్యము మనరాష్ట్రమున కింకను పట్టకున్నను, అతనినిగూర్చి ఒకటి రెండుమాటలిచ్చట వ్రాయుచున్నందుకు పెద్దలు క్షమింతురుగాక! అతను 1921 లో మన రాజమహేంద్రవరమునందలి గవర్నమెంటు ట్రెయినింగు కాలేజిలో యల్. టి. క్లాసును విడచిపెట్టి, అసహాయోద్యమములోనికుఱికి, "మాకొద్దీ తెల్లదొరతనము" మొదలుగాగల అనేక జాతీయ గీతములన్వ్రాసి ఆంధ్రులచే పాడించి దేశము నుఱ్ఱూతలూగించిన కవిశిఖామణి. ఆనాటి ప్రభుత్వవర్గమువారి క్రోధమునకు గుఱియై, సుమారు మూడు సంవత్సరముల దీర్ఘశిక్ష ననుభవించియుండెను. నాటినుండి నేటి వరకును అతనికి మనదేశపు మహిమమును, సదుద్యమములను కీర్తించుచు జనసామాన్యమును ప్రబోధించు చుండుటయే

ప్రియతమమగు వ్రతముగనున్నది. అతను వ్రాసి ప్రకటించిన కీర్తనలకును, ప్రకటించలేక దాచుకోవలసివచ్చిన కృతులకును అంతులేదనవచ్చును. ఆప్రవాహమున కదియేనాటి.

ఆంధ్రదిన మాసపత్రికలలో అతను వ్రాయుచుండిన వ్యాసములను ఒరికించినవారికి అతని గద్య రచనయొక్క మాధుర్యమును విశాల విషయపరిజ్ఞానమును తెలిసియేయున్నవి. అతను తనపేరును ప్రకటించుకొనక నే గృహలక్ష్మి ", " వాహిని " మొదలగు పత్రికలకొనరించిన వ్యాసహాయకథాహాపక గీతరూపక సేవలు అతీతములు. అయినను అతని సేవలకెల్లయును ఫలము అవసరమున్నప్పుడు ఆదరించబడుటయు, అది తీరినవెంటనే విస్మరించబడుటయు నగుచున్నది.

1931 లో రాజమహేంద్రవరము నందు రామదాసుకో ఆపరేటివు ఇనిస్టిట్యూటు తరఫున నడుపబడిన గ్రామపునర్నిర్మాణపరగతుల కతను ప్రధానాచార్యుడై 80 మంది యువకులకు మంచి శిక్షణము నొసంగిన సంగతి యెల్లరకును తెలియును. ఇట్టువంటి అనుభవనీయుని రచనలు ప్రాథమిక పాఠశాలలలో ప్రవేశపెట్టి, బాలబాలికల డెందముల నుద్దీప్తములు చేసి, భారతదేశముయొక్క ముందు సంతతిని సత్ప్రౌఢులుగను, సదాశయులుగను తయారు చేయవలసిన బాధ్యత ప్రస్తుత కాంగ్రెసు మంత్రులపై నున్నదనుటకు సందేహములేదు. కాంగ్రెసువారికి ప్రభుత్వశాఖలు వశమైనందుకు సత్ఫలము ఇటు

వంటివారు నేటివరకు కాంగ్రెసుకు చేయుచున్న సత్సేవలను ప్రభుత్వశాఖలద్వారా ప్రజలందరిలోనికిని ప్రసరింపఁజేయుటయే కదా!

ఆంధ్రదేశములో కాంగ్రెసుయొక్క అఖండవిజయమునకు వీరి "దేశీయగీతములు" ను ఇతరయెన్నికల పాటలును యెంతో సహాయకరములైనవని యెఱుఁగనివారు లేరు. వీరి రచనలు కాంగ్రెసువిజయమున కెట్లు సహాయభూతములైనవో విద్యాశాఖమూలముగా కావలసియున్న భాషావిజ్ఞానప్రపోషణమునకు నట్టి సహాయభూతములు కాఁగలవు. పరమేశ్వరానుగ్రహమువలన ప్రస్తుతమున్నతస్థానముల నధిష్ఠించుచున్న కాంగ్రెసునాయకులపై ఇటువంటివారిని జ్ఞాపకముంచుకొని వీరి విజ్ఞానమును నూతనమార్గముల నుపయోగించుకొనవలసిన బాధ్యత యున్నదని చెప్పుట అప్రస్తుతముకాదు. ప్రస్తుతము మద్రాసునందే ఉంటున్న వీరికి ఇటువంటి అవకాశములు కల్పించుట కాంగ్రెసువర్గము వారి కర్తవ్యమై యున్నదని మనవిచేయఁగోరెదము.

| | |
|---|---|
| రాజమహేంద్రవరం<br>1—12—37 | హిందూస్థాన్ పబ్లిషింగు కంపెనీ<br>(లిమిటెడ్) |

# ఉపోద్ఘాతము

చీనాదేశము బహు విశాలమైనది. దాని విస్తీర్ణము 11,000,000 చదరపుమైళ్లు. వైశాల్యములో దీనికన్న కాస్త పెద్దది ఒకరష్యా మాత్రమే. జనసంఖ్యలో దీనికి ఈడైన దేశమేలేదు. చీనాజనాభా 450,000,000 అనగా ఐరోపా దేశాలన్నీ కలిపినా దీనికి సరికావు. ఇంచుమించుగా బ్రిటిషు సామ్రాజ్యమంతా కలసిన యెంత వైశాల్యము, యెంత జనాభా వుండునో ఒక్కచైనాలోనే అంతవైశాల్యము అంతజనాభా వున్నవి.

చీనాసభ్యత, విజ్ఞానము, ఉత్పత్తి, వాణిజ్యము మొదలైనవి నిన్నటివి, నేటివికావు. 5000 సంవత్సరముల క్రిందటనే ఇది అనన్య సామాన్యఖ్యాతి గాంచినది. గ్రంథములు, పాండిత్యము మాట తరువాత చూతము. తుపాకిమందు నావిక దిగ్దర్శని (magnatic compass), కాగితములు, ముద్రణము మొదలగు నవనాగరిక పరికరములుకూడ ఐరోపీయులకు కంటె కొన్నివేలయేండ్లు ముందర నుండియే చీనావారికి తెలిసియుండెనట.

ఎన్నియుండిననేమి, ప్రాచీన విశాల దేశములకెల్ల యెట్టిగతి పట్టినదో చీనాకును అట్టిగతియే పట్టినది. నవనా

గరికత, యంత్రపటిమ, సైనిక శిక్షణము, నౌకానిర్మాణము, వాణిజ్య కౌశల్యము మొదలగు వలలనుపన్ని చీనా ఇండియాల వంటి దేశములను పిండుకొని తినగలశక్తి చిన్నచిన్న చీలిక దేశములకు కలిగినది. ఈమహా ఖండముల వైశాల్యమే నేడు వీనికి ముప్పు అయినది. వీని జనబాహుళ్యమే వీని బలహీన తకు కారణమైనది. ప్రాచీన విజ్ఞానస్మృతియే నవనాగరికత యొక్కకుండుటకు హేతువైనది. ఈదేశములు రెండును వర్ధిల్ల వలెనంటే ఇవి చిన్నచిన్న రాష్ట్రములుగ చీలి, జాతులు జాతులుగా తూలి, ప్రాతపద్ధతులను మరచి, క్రొత్తసంఘట నమును మరగి పశ్చిమ దృష్టితో విజృంభించక తప్పునా యని పించును. ఈ పనికై యివిపూనుకోనన్నినాళ్లు వీనిని గ్రహించు చున్న విదేశ దాస్యము వీనికి తప్పదు.

బ్రిటిషు ప్రభుత్వము హిందూదేశమునకు ఈశ్వర విలా సమనియు వరప్రసాదమనియు మితవాదులెల్లరును పొగడు చుందురు. ఒక్క అర్థములో మాత్రమే ఇది సత్యము కావ చ్చును. చీనాదేశము స్వతంత్రదేశమను పేరబరగుచున్నది గనుక దానిని పిండుకొని పెక్కుదేశములు వర్ధిల్లుచుండగా మనము ఒక్క బ్రిటిషువారి బారిలో మాత్రమే ఉన్నాము. చీనాను వివిధదేశములు వాణిజ్యము, వాణిజ్యసౌకర్యములు అను పేరులతో మాత్రమే పీకుచున్నవికాని, మనము బ్రిటిషు వారికి వలసిన వాణిజ్యసౌకర్యము లన్నియును మాత్రమే కాక

మనల నొంచుచున్న ప్రభుత్వ వ్యయమునకగు భారమునెల్ల వహించవలసివచ్చుచున్నది. చీనాకా ఆర్థిక దాస్యమే కాని రాజకీయదాస్యము లేనందువలన అక్కడ స్వాతంత్ర్యోద్యమ ములేచి, సేనలను తయారుచేసి, విదేశ స్వదేశ శత్రువుల నెది రించుటకు తగిన అవకాశములు కనిపించుచున్నవి. కాని మన రాజకీయ దాస్యము మనలను నిర్వీర్యులనుగను, నిరాయుధులు నిరుద్యోగులుగ జేసినదిగనుక సాత్విక నిరోధము, సత్యాగ్రహము, సర్వసహనములే, మనకు శరణ్యములగుచున్నవి. చీనా తనను పీడించుచున్న విదేశపు శక్తుల నొకదాని మీదికి వేరొక దానిని లేపి ఆడించుదామని ప్రయత్నించుచున్నది కాని పెద్ద మందిబలవంతుల మధ్య నిలచిన ఒక్క ఒక్క నాసినలె కాని ఆటలు సాగకున్నవి. మనకు ప్రతిపక్షువారి సుహృద్భావమో ఈశ్వరుని విలాసమో తప్ప అన్య విధముల స్వారాజ్యము లభించు మార్గము కానరాకున్నది.

అయినను చీనాకును మనకును కొన్ని సామాన్య పోలికలు ఉన్నవి. రెండును విశాల వ్యవసాయక దేశములు. రెండింటి యందును యంత్రపరిశ్రమ లిప్పుడిప్పుడే తలయెత్తుచున్నవి. రెండును పాశ్చాత్య సంపత్పిపాసకులై శల్యములుగా చేయ బడినవి. రెండును తెప్పిరిల్లుటకై తన్నుకొనుచున్నవి. రెండిం టికిని పాశ్చాత్యవాసనలు నచ్చినవి. ప్రాతపద్ధతులను కూల దన్ని క్రొత్తవిధానములకు పూనకున్నచో ఈ దారిద్ర్యము

పోదు, ఔదాస్యమునశించదు, ఐకమత్యముకుదరదు, ఐశ్వర్యము లభించదు అని నిశ్చయము చేసుకున్నవి. రెండింటి యందును పట్టణములు యంత్రపరిశ్రమలును తలయెత్తినవి. కొన్ని స్వదేశీ పెట్టుబడుదారులవి, మరికొన్ని విదేశీ కంపెనీల వారివి.

ఫ్యాక్టరీలు యెవ్వరివైనను, కార్మికుల నోళ్లలో కరక్కాయే, వినియోజకులనెత్తికి దెబ్బలే, ఒక్కపూంజీదారుల యొకులలో మాత్రము అనంతమైన లాభములు. ఆధునిక నగరములు, యంత్రములు, ఉత్పత్తి, లాభములు అవతల ప్రారంభించగానే, ఇవతల కార్మిక సంఘములు యెక్కువకూలి తక్కువగంటలకై డిమాండులు, సమ్మెలు, కార్మిక రాజ్య స్థాపనకై ప్రయత్నములు, సాంఘిక తత్వబోధనలు వెనువెంటనే రాకమానవు. కార్మిక ప్రబోధముతో కర్షక ప్రబోధము కూడ వెంటనేకలుగును. బీడు భూములన్నీ సాగుకావలెననీ, మంచి యెరువులు వేయవలెననీ, భారీమీద యంత్రపద్ధతులతో వ్యవసాయము చేయవలెననీ, కష్టపడినవారికే ఫలమంతా దక్కవలెననీ, సోమరిపోతు భూస్వాములను అణిచి వేయవలెననీ రైతు రాజ్యం స్థాపించవలెననీ ఆందోళన బయలు దేరుతుంది. కర్షక కార్మికు లేకముకాకుంటే వారికష్టములు తీరవని వారికి నిశ్చయం కలుగుతుంది. రాజకీయంగా ఆర్థికంగా, సాంఘికంగా, అవసరమైతే సైనికంగా ఇరువురున్నూ ఒక్కటే

తరగతియై మరియొక తరగతి భూమిమీద లేకుండా పోయే వరకూ పోరాడుతారు. రష్యాలో సోవియటు రాజ్యమట్టిది. చీనాలో దినదిన ప్రవర్ధమానమగుచున్న కమ్యూనిష్టు పార్టీ ప్రయత్నము లారీతిగానే పరిణమించుచున్నవి. మన దేశము నందలి సాంఘిక తత్వప్రచారమును ఈదెసకే పెరుగిసుచున్నది. దీని నెదిరించుటకై అనేక ఫ్యాసిష్టు ప్రయత్నములు లేచును; కాని వానికి అర్ధాయుస్సే కాని పూర్ణాయుర్దాయము దక్కదు.

మైలపూరు—మద్రాసు,
1—8—1937.
(12 written above 8)

గరిమెళ్ల సత్యనారాయణ.

# చీనా-జపాను

## చీనా

***** పాశ్చాత్యజాతులతో ప్రథమసంబంధములు *****

చీనా ప్రాచీనచరిత్రతో మన కిప్పుడు ప్రయోజనము లేదు. 18 వ శతాబ్దముతో చీనాయొక్క నవీనచరిత్ర ప్రారంభించబడినది. బ్రిటిషు తూర్పుఇండియా వర్తకసంఘము హిందూదేశములో పండించిన నల్లమందును చీనాదేశమున కెగుమతిచేయుటకై సర్వహక్కులను అనుభవించ గోరినది. కాంటను నగరమునందలి చీనా వర్తకసంఘములు ఆ సదుపాయములను కూడా వారికి కలుగజేతుమని యొప్పుకొనినవి. కాని 1839 లో చీనాప్రభుత్వము చీనాలో నల్లమందు తినుటను మానిపించబూని ఒక నిషేధాజ్ఞను ప్రకటించినది. ఇది ఈస్టు ఇండియా కంపెనీ వారికోరికకు విరుద్ధము కనుక ఈ కంపెనీ నల్లమందు ప్రచారమునకై చీనాతో మూడు "పవిత్ర" యుద్ధముల నొనరించినది.

ఈ యుద్ధముల ఫలితముగా ఇండియాలో పండిన నల్లమందును, లంకాషైరులో నేయబడిన మిల్లుబట్టలను నిరాటంకముగా చీనాదేశములో దింపి విక్రయించగల సర్వాధికారములు బ్రిటిషు ఈస్టు ఇండియా కంపెనీకి చిక్కినవి. ఇంతే

కాకుండా హాంకాంగు అనే ద్వీపము వీరికి దానముచేయబడి నది. బ్రిటిషువస్తువులమీద చీనాప్రభుత్వము దిగుమతి సుంక ములను విధించకుండా చూచుటకై బ్రిటిషు ఉద్యోగస్థులను కంపెనీవారు యేర్పాటు చేసుకొనుటకు చీనా అంగీకరించినది. పైగా, చీనాలో కిరస్తానీ మతప్రచారము చేయుటకు కూడ బ్రిటిషువారికి అనుజ్ఞ యీయబడినది.

చీనా సింహద్వారము మొట్టమొదట పాశ్చాత్యవర్తకు లకు ఈ రీతిని తెరువఁబడినది. ఒక్క బ్రిటను ప్రవేశించిన, తక్కిన దేశములు ఊరకుండునా? జారుప్రభుత్వము క్రింద నుండిన రష్యా కూల్జారాష్ట్రమును తీసుకొని మంగోలియా ఆక్ర మణమున కుపక్రమించెను. ఫ్రెంచివారు అన్నాము అను విశా లప్రదేశమును తీసుకొనిరి. జర్మనీ, ఇటలీఁ బెలిజియము దేశ ములు కూడా ప్రవేశించి వారి వారికి కావలసిన వర్తకసౌక ర్యములు మొదలగువానిని నిర్బంధించి తీసుకొనియెను. చీనా మీద జపానుయుద్ధమును ప్రకటించి ఫార్మోజా, కొరియా, దక్షిణమంచూరియా యందున్న లియావోటంగు రాష్ట్రము లను తీసుకొనెను.

ఈ దేశములు ఈ రాష్ట్రములను చీనానుండి త్రుళ్ళగొట్టి తీసుకొనుటయే కాక తమకు కావలసిన షరతులను పత్రముపై వ్రాసుకొని చీనాప్రభుత్వముచే బలవంతముగా సంతకము చేయించి "ఒడంబడిక" లు చేసుకున్నవి. ఈ ఒడంబడికల షర తులు విచిత్రములు. (1) చీనాలో యెక్కడ పట్టిన నక్కడ

ఇవి స్వేచ్ఛగా వాణిజ్యము చేసుకొనవచ్చును. (2) వీరి దేశపు వస్తువులమీద చీనాప్రభుత్వము నూటికి 5 కంటె యెక్కువగా దిగుమతి సుంకములను విధించరాదు. (3) ఇట్లు విధించకుండా చూచుటకై ఈ దేశముల "నేషనల్సు" అనగా రాయబారులను లేక ప్రతినిధులను వీరు నియమించి చీనాలో కాపలా యుంచుటకు చీనా అంగీకరించవలెను. (4) ఈ విదేశస్థులు చీనాలో యెట్టినేరములు చేసినను వీరిని చీనాచట్టముల ప్రకారము శిక్షించరాదు. వీరిని వేరే కోర్టులలో విచారణచేయవలెను. వీనికి "ఎక్స్ట్రాటెర్రిటోరియలు" కోర్టులు లేక చీనా దొరతనప్రవేశమున కతీతమైన కోర్టులు అనిపేరు. ఈ కోర్టుల ఉద్యోగస్థులను, సూత్రములను నిర్ణయించుట లేక యేర్పాటు చేయుట ఈ కూటము పనికాని చీనా కందులో నెట్టిప్రమేయము ను ఉండరాదు. (5) మంచి మంచి వర్తక కేంద్రములు, రేవుపట్టణములు మొదలగువానిలో స్థిరావాసములు చేసుకొనుటకు వీరికి హక్కులీయబడినవి. (6) చీనామధ్య ప్రదేశములందు సేనలు, రేవుపట్టణములందు నావలు నిలువయుంచుకొని వారిదేశపు రాయబారుల (నేషనల్సు) కు అపాయము రాకుండా వారు చూచుకొనవలెను. (7) ఇంతే కాకుండా చీనారెయిల్లు, పోష్టాఫీసులు, ఉప్పు మొదలైన వానివల్లవచ్చే ఆదాయములను తనిఖీచేయుటకు హక్కులను పిందుకొనినారు.

***** సమృద్ధిలో దారిద్ర్యము *****

ఈ సంబంధముల వలన చీనాప్రజలు నానాటికి దరిద్రులగుచున్నారు. చీనా వ్యావసాయక దేశమై జీవనాధారములైన పంటలనన్నిటినీ యెక్కి దొక్కి పండించుచున్నను, ఈ పంటయంతయు నేమియగుచున్నదో కాని, చీనావారికి కావలసిన ఘోక్తు ఆహారపదార్థములలోనే నూటికి యెనిమిది వంతులు విదేశములనుండి అవి విధించిన వెలలకు కొనుక్కొనవలసి వచ్చుచున్నది. దీనికి సరిపడునట్లు వ్యవసాయమును వృద్ధిచేయవలెనంటే, భూమికి కొదువలేదు. ఇప్పుడు నూటికి 10 వంతుల భూమి సాగులోవుంటే తక్కిన 90 వంతులూ బీడే. ఈ 90 వంతులలో నూటికి 26 వంతుల భూమి తక్షణ వ్యవసాయమున కర్హమైనదే అయినప్పటికీ అందుకు తగిన పరికరములే చిక్కకున్నవి. పూర్వపు సాగు కాలువలను జలాధారములను మరమ్మతు చేయించేటందుకు క్రొత్తవానిని నిర్మించేటందుకు దిక్కులేదు. కొన్ని చేలు యెండలకు మాడిపోతూవుంటే కొన్ని వరదలకు కొట్టుకొనిపోవుచుండును. పేదలై నిరాధారులైయున్న ప్రజలు ఇట్టి దుర్భర వ్యయప్రయత్నముల కెట్లు పూనుకొనగలరు? అన్యదేశ నిర్బంధ ప్రభుత్వమునకు వీరిని బాగుచేయగల సమర్థతకాని దీక్షకాని యెట్లు కుదరగలదు?

ఈస్వల్పమాత్రపు ఫలసాయమైనను ప్రజలు అనుభవించగలరేమో అంటే, దానిని అమ్ముకొని విదేశవస్తువులను

కొనుక్కొని వారు దరిద్రులుకాక తప్పకున్నది. విదేశవస్తు ప్రవాహము నతికట్టు యీ పంటల యెగుమతి నాపుదమని కొందరు ఫ్యాక్టరీల పరిశ్రమలవైపునకు కూడ మరలుచున్నారు. ఫ్యాక్టరీ పరిశ్రమలంటే పెట్టుబడితోడిమాట. ఈపెట్టుబడి ద్రవ్యమును కూడ ఈ ఫ్యాక్టరీదారులు అప్పుచేసి సంపాదింప వలసి వచ్చుచున్నది. ఈ అప్పులిచ్చేవారు కూడా విదేశస్థులే. ఈ అప్పులకు వీరు పెద్దవడ్డీలు విధించుటయేకాక, యెన్నో వాణిజ్య సౌకర్యములను కూడ గుంజుకొనుచున్నారు. ఇంతకు ముందే వీరు చీనాదేశమందంతటను తమ స్వంతఫ్యాక్టరీలను పెట్టి లాభములు అనుభవించుచున్నారు గనుక ఆలాభములకు పట్టము రానట్లుగానే యీ సదుపాయములను వారు చేయుచున్నారు. ఇందువలన చీనాకు మరింత నష్టమేకాని లాభము కలుగకున్నది.

చీనాగనులలో 930,000,000,000 టన్నుల బొగ్గు పడి వున్నను, సంవత్సరమునకు 28,000,000 టన్నుల కంటె యెక్కువగా త్రవ్వుటకు వీలులేకున్నది. 1,000,000,000 టన్నుల ఇనుము పడివున్నను, సంవత్సరమునకు 2,500,000 టన్నుల కంటె యెక్కువ త్రవ్వుటకు సాధ్యముకాకున్నది. ఈగనులలో చాలాభాగము మంచూరియా, జహోలు ప్రాంతములం దుండుటచేత ఆభాగ్యమును జపాను దోచుకొనుచున్నదేగాని చీనాకు దక్కకున్నది. ఈకారణములవల్ల సుప్రసిద్ధమైన చీనా నేత పరిశ్రమలలో నూటికి 85 వంతులు ప్రత్తినూలు బట్టలు,

40 వంతులు పట్టుబట్టలు ఫ్యాక్టరీలలోగాక చేతిమగ్గముల మీదనే తయారుచేయవలసి వచ్చుచున్నది. పెక్కుమంది వ్యవసాయజీవులే యైనను మిల్లులలో పనిచేయువారు 2,750,000 మంది గృహపరిశ్రమలవారు 12,000,000 మంది ఉన్నారు. ఈ పరిశ్రమలవా రందరూ దగ్గిర దగ్గర నగరములలోను, విదేశస్థుల మిల్లులలోను జీవించుచుండుటచేత వీరికి మంచి ఐకమత్యము, బలము ఉన్నది. పనిచేయు గంటలు తగ్గించుమని, కూలి హెచ్చించుమని, నిరుద్యోగమును తొలగించుమని, ఇతరహక్కు లిమ్మని, ఇందుకు తగిన శాసనము లుండవలెనని వారు నిరంతరాందోళనముచేయుచు పల్లెటి గ్రామములవారిని గూడ ఉద్బోధించి విప్లవమును లేవనెత్త జూచుచున్నారు. చీనాదేశమునకు మహత్తర మయిన శక్తి స్వాతంత్ర్యములు రావలెనంటే వీరి ప్రయత్నములవల్లనే వచ్చుననుటకు సందేహము లేదు.

## ⁂ జాతీయప్రభుత్వస్థాపనము ⁂

చీనాకు ఈ విధము ఆర్థికదారిద్ర్యము, రాజకీయదాస్యము, కాయిక కష్టము ఒక్కముహూర్తమున సంభవించినవి. దీని కంతటికిని విదేశసామ్రాజ్య తత్వప్రభుత్వముల చర్యలే కారణములని చీనాప్రజలు గుర్తించిరి. 1900 లో బాక్సరు తిరుగుబాటు అను పేరుతో "యుహాంచుఆను" అను ఉద్యమము లేచినది. ఈ తిరుగుబాటును విదేశప్రభుత్వము లన్నికలసి అణగద్రొక్కినను ఉద్యమము మాత్రము

చావలేదు. ఈ విదేశప్రభుత్వము లనేకములై ఒకటి నొకటి మించిపోకుండా కాచుకొనుచుండుట చేత చీనాసామ్రాజ్య వంశ మసలే అంతరించలేదు. మంచూ వంశస్థుల క్రింద నింకనూ అది నామమాత్రావశిష్టమై యున్నది." పరదేశస్థు లెట్లు చెప్పితే అట్లు చేయడం, స్వదేశస్థు లెట్లు నిందిస్తే అట్లు పడడం, ఇదిరాజవంశం యొక్క గతి.

ఈ రాజవంశం కూడా 1911 వ సంవత్సరం తిరుగుబాటువల్ల తొలగిపోయినది. ఈ సంవత్సరంలో చీనా రిపబ్లికు స్థాపించబడినది. అధికారము పౌరుల వశమైనది. అయినను చీనాకష్టము లింతటితో గట్టెక్కలేదు. ముందు రానున్న మహాప్రళయమున కిదియొక సూచనమాత్రమే.

1911 లో నెలకొల్పబడిన చీనా రిపబ్లిక్కుకు జనరల్ యుఆన్‌షీకేయ్ మొట్టమొదటి అధ్యక్షుడు. ఈ రిపబ్లిక్కు స్థాపనకు కూడా పాశ్చాత్యసామ్రాజ్య ప్రభుత్వములే తోడు పడినవి. వారి సహాయముతోనే అధ్యక్షుడు చీనాపరిస్థితులను చక్కబెట్టజూచెను. అంతకుముందు సన్‌యట్‌సేను నాయకత్వముక్రింద చీనా ఉద్యమమును క్యూమిన్‌టాంగు పక్షము వారు నడిపించుచుండిరి. దీనికి పాశ్చాత్యసామ్రాజ్యముల అధికారమంటే కిట్టదు. దానిని అణగద్రొక్కుటకే ఈ పక్షము కంకణము కట్టుకొని పనిచేయుచుండెను. పాశ్చాత్యప్రభుత్వముల ఆధారముతో చీనా రిపబ్లిక్కును స్థాపించిన యుఆన్‌షిన్‌కేయ్ ఈ పక్షమును ధ్వంసముచేసి వారియండ నిలువగలిగెను.

కాని ఈ విజయము చిరకాలము నిలువలేదు. దక్షిణ ప్రాంతములలో సన్‌యట్‌సేను క్రమక్రమముగా బలవంతుడై క్యూమిన్‌టాంగును బలపరచి తిరుగుబాటును లేవదీసెను.

ఇంతలో ఐరోపాయుద్ధము వచ్చెను. ఈ యుద్ధములో జపాను పాలుగొనలేదు సరేగదా చీనాసముద్రములో జర్మనీ పడవలను ముంచివేయుచు, జర్మనీరాష్ట్రమగు షాంటాంగును ఆక్రమించుచు చీనాలో ప్రాశ్చాత్యదేశములను మించి తన ప్రతిభ నెక్కువగా స్థాపించుకొనజొచ్చెను. జపాను ఈ విధముగా బలవంతమై చీనాప్రభుత్వమును తన యిరవై యొక్క డిమాండులను అంగీకరిస్తావా అంగీకరించవా అని 1915 లో బెదిరించెను. ఇందుకు చీనా ఒప్పుకుంటే అనేక పాశ్చాత్య ప్రభువులకు బదులు ఒక్క జపానుదాస్యమునకు అంగీకరించి నట్లే అగును; కనుక చీనాప్రజలు దీని కంగీరించలేదు, సరే గదా, అమెరికా సామ్రాజ్యము కూడా దీనిని ప్రతిఘటించెను. ఏమైనా సరే ఐరోపాయుద్ధానంతరమున 1918 వ సంవత్సరము నాటికి తక్కిన దేశము లన్నిటిని తీసి కట్టుచేసి జపాను బలవత్తరమైన శక్తియై చీనాను గడగడ లాడించుచుండెను. 1919 లో జరిగిన వార్సయిల్సు ఒడంబడిక ప్రకారము షాంటాంగు, మంచూరియా, మంగోలియా రాష్ట్రములందు జపాను చేసుకొనిన అక్రమణములను ఆ దేశములు పూర్తిగా అంగీకరించినవి.

రష్యాలో జారు ప్రభుత్వము అంతరించి కమ్యూనిష్టు రాజ్యము రాగానే చీనా కార్మికులకు కూడ పెద్ద ఉత్సాహము జనించినది. వారు కూడా కమ్యూనిష్టు పార్టీని యేర్పరచుకొనిరి. రష్యా కమ్యూనిష్టు ప్రభుత్వము జారు చీనాతో చేసుకొన్న ఒడంబడికలను, చీనాకిచ్చిన ఋణములను రద్దుచేయుట వలన వీరి ఉత్సాహ మినుమడించినది. చీనా కార్మిక విప్లవమును సంపూర్ణ స్వాతంత్ర్యమును పోషించగలనని రష్యా ప్రకటించుటచేత వీరి ధైర్యము మరీ యెక్కువైనది.

ఇంతకుముందు చీనా జాతీయోద్యమమునందు పాల్గొనెడివారు మధ్యతరగతులవారు, విద్యార్థులు, విద్యాధికులు మొదలుగాగల మితమగు ఆస్తిపరులైయుండిరి. కమ్యూనిష్టు పార్టీ లేచి సమ్మెలు, ప్రదర్శనములు, కోలాహలములు చేయగానే వీరి అధికారము కూడ వెనుకపడ్డది. దీని నణిగట్టుటకై చీనాలోని సేనానాయకులు భాగ్యవంతుల తరఫునవచ్చి తమలో తాము వీరితోకూడను పోరాడవలసివచ్చెను. ఇందువల్ల చీనా మరింత దరిద్ర మయ్యెను. ఈ సమయమున సామ్రాజ్య ప్రతికూలపక్షమును జాతీయ విజ్ఞానపక్షమును చేతులు కలుపుకొని క్యూమిన్‌టాంగును ముట్టడించి బలపరచి శాంతి నెలకొల్ప బూనినవి.

క్యూమింటాంగులోనే రెండుశాఖ లేర్పడినవి. ఒకటి జాతీయ శాంతివాదపక్షము, రెండవది సంపూర్ణ కార్మికవిప్లవ పక్షము. ఈరెండునూగాక కమ్యూనిష్టుపార్టీ మూడవది

యేలాగనూఉన్నది. క్వ్యామింటాంగులో దక్షిణభాగము వారు జాతీయశాంతివాదులు; వామభాగమువారు విప్లవ వాదులు. దక్షిణపక్షసహాయముతో వామపక్షమువారిని, కమ్యూనిష్టులను కూడా చాంగుకెయ్‌షేకు అణగద్రొక్కి సంపూర్ణ జాతీయపక్ష ప్రభుత్వమును నెలకొల్ప బూనెను. 1926 మే మాసములో అతడు కొంతవరకు విజయమునందెను. క్వాన్టంగు, షాంఘే జిల్లాలలో కార్మికుల బలము నాశనము చేయబడెను. నాన్‌కింగులో జాతీయప్రభుత్వము నెలకొల్పఁ బడెను.

దక్షిణపక్షముయొక్క విజయమునకు కమ్యూనిష్టు పార్టీ వారి కొన్ని చర్యలే కారణములు. ఆచర్యలను వారప్పుడు అవలంబించవచ్చునా కూడదా అన్నది కొంతవరకు సందేహాస్పదమే. విప్లవమును నాలుగు గుఱ్ఱాలూ పూన్చి పరిగెత్తించుట ఆసమయమున నీతివంతమగు కార్యముకాదు. అది ట్రాట్‌స్కీ సిద్ధాంతముల చొప్పున సవ్యమైనట్లు కనిపించినను స్టేలిను సిద్ధాంతముల ప్రకారము అపసవ్యమైనదే. ఈపరిస్థితులలో చీనా కార్మికులు చీనా జాతీయోద్యమమును పూర్తిగా విసర్జించుటకు వీలులేకుండెను. క్వ్యామింటాంగును వారు పూర్తిగా విసర్జించిరేని కర్షకబృందమువారి ప్రక్కన నిలువదని వారికి అధైర్యముకలిగెను. కర్షకులలో కూడ విప్లవ భావములు పూర్తిగా చెలరేగనిదే జాతీయోద్యమమును తూలనాడుట మంచిమార్గముకాదని కమ్యూనిష్టు ఇంటర్నేషనలుయొక్కయు,

స్టేలినుయొక్కయు అభిప్రాయమైయుండెను. ఈకారణముల
వల్ల చీనా విప్లవ నాయకులు లేక క్యూమింటాంగు వామపక్షు
నాయకులగు వాంగుచిన్‌వెయి మొదలగువారు దక్షిణపక్షు
ముతో గట్టిగా పోరాడలేను సరేగదా దానికి ప్రతికూలముగ
కొందరు భూస్వాములలోను పూంజీదారులలోను దూరిపోయిరి.
ఇట్టిచర్యలు మాత్రము అవకతవకవే యైనను ఈసమయమున
మోటాయించి కర్షకశ్రేణిని విసర్జించుట సరియైన మార్గము
కాదని అందరును ఒప్పుకొనుచున్నారు.

### *** వూహానులో కమ్యూనిష్టు ప్రభుత్వము ***

చియాంగ్‌కాయ్‌షేకు నాంకింగులో బూర్జువా ప్రభుత్వ
మును స్థాపించినను అది బలవత్తరముగా లేకుండెను. క్వాంగు
టాంగు, షాంఘై జిల్లాలలోని కర్షకకార్మికసంఘముల నణగ
ద్రొక్కుటయే అతడు తన మొట్టమొదటి పనిగా బూనెను.

కర్షకకార్మిక సంఘముల యెడల నాతడవలంబించిన
ఇట్టి ఘోరచర్యలు వారిద్వేషమును మఱింత బలపరచెను.
వీరును విద్యార్థిసంఘములును కలసి వూహాన్‌నగరమునందు
1927 లో మరియొక ప్రభుత్వమును నెలకొల్పిరి. ఈ ప్రభు
త్వము స్థాపించబడినప్పటి నుండియు కర్షకసంఘములు మరింత
బలపడినవి. హూనాన్, హూపే జిల్లాలు కర్షకసంఘములకు
పెట్టనికోటలైనవి. 1927 మార్చిలో హూపేజిల్లా కర్షకసంఘ
ములో నున్న 800,000 సభ్యులసంఖ్య మే మాసమునాటికి,

2,000,000 లకు పెరిగినది. ఈ రెండుమాసములలోనే హూనాను జిల్లా కర్షకసంఘసంభ్యుల సంఖ్య 5,000,000 లకు పెరిగినది.

ఈ సంఘముల సభ్యులసంఖ్య పెరుగుటయే కాక వీరి చర్యలుకూడ విప్లవమార్గములు పట్టినవి. అనేకగ్రామము లలోను నగరములలోను క్యూమింటాంగు ప్రభుత్వపు టాజ్ఞలు ధిక్కరించబడినవి. భూస్వాముల భూములను సాహుకార్ల సం పదలను వీరు స్వాధీనముచేసుకొని తమకుటుంబములలో పంచు కొనిరి. పెద్దకుటుంబముల వారికి పెద్దవంతు, చిన్నకుటుంబము వారికి చిన్నవంతు, ఈ రీతిగా కుటుంబసభ్యుల సంఖ్యనుబట్టి పంచుకొనిరి. అనేకమంది భూస్వాములు సాహుకార్లు ఈ అపాయములను గుర్తించి తమ ఆస్తులను తామే వీరికి ఒప్ప చెప్పిరి. అట్లా ఒప్పచెప్పని వారిని వీరు అరెస్టుచేసి శిక్షింప మొదలుపెట్టిరి. పట్టణములలో కార్మికసంఘములు, ట్రేడు యూనియనులు కూడా ఇట్టి సాహసములే యొనరించినవి.

కాని దిగువ మధ్యతరగతులవారికి, విజ్ఞానసంతతుల వారికి, భూస్వాముల పుత్రులకుగూడ ఇట్టిచర్యలు విపరీతము లుగా దోచినవి. వీరు ఇంతకుముందు విప్లవోద్యమపోషకులే యైనను ఈ కార్యములను చూచి భయపడి జాతీయపక్షముతో చేతులు కలుపజొచ్చిరి. ఈ సమయముననే విదేశప్రభుత్వముల వారు షాంఘైనగరమును ముట్టడించి అక్కడకు ఆహారాది పదార్థములు పోకుండా ఆటంకపెట్టిరి. వూహాను ప్రభుత్వ ప్రదేశములలోనే ఇట్టిచర్యలవలన ఆర్థికపరిస్థితులు, అకటావి

కటమైనవి. వస్తువుల వెలలు పడిపోయినవి. క్రొత్తగా దేశాభి వృద్ధికై విధించిన పన్నులను ప్రజలిచ్చుకొన లేకపోయిరి ; కనుక ఈ పన్నులను ప్రభుత్వము తీసివేయవలసి వచ్చినది. డబ్బు లేకుంటే దక్షిణపక్ష సేనా నాయకులతో యుద్ధము సాగదాయెను. అమెరికాకు ఇట్టిచర్య లిష్టము లేకుండుటచేత అది ఆహారపదార్థములను చీనాకుపంపుట మానివేసెను. ప్రజలు మలమల మాడిపోవుచుండిరి. విదేశవ్యాపారము ఈ కారణములవల్ల నే క్షీణించినది. డబ్బుకోసం వూహానుప్రభుత్వము నోటు లెక్కువగా వేయించి ఆ పదార్థములకు కృత్రిమపు హెచ్చువెలలు కలిగించెను. ఇందువల్ల పరిస్థితులు మరీ విషమించినవి. అనేకులు ప్రభుత్వపక్షమును వీడి క్యూమిన్‌టాంగు దక్షిణపక్షములో చేరిపోయిరి. ఇందువల్ల ఆ పక్షము బలపడి ఒక సేనానాయకునిక్రింద తిరుగబడి కర్షకసంఘములను ట్రేడు యూనియనులను రద్దుచేసి వందలకొలది వీరి నాయకులను కాల్చివేసెను. ఇదియంతయు మే 21 తేదినాటికే జరిగెను. తక్కిన వామపక్షనాయకులు కూడ భూస్వాములలోను పూంజీదారులలోను దూరిపోయిరి. జూలై నాటికి ఈ సంఘములన్నియు అక్రమసంఘములుగా ప్రకటింపబడినవి.

దీనివల్ల చీనాప్రజలకు ఒక్కసంగతి బాగా విశదమైనది. కర్షకకార్మికులు తక్క ఇతరెవ్వరును నిజమైనదేశ స్వాతంత్ర్యమునకై పోరాడరనియు, ఇతరులందరును భాగ్యవంతులతోనో తద్వారా జపానులేక యితరవిదేశసామ్రాజ్య ప్రభుత్వముల

తోనో చేతులు కలుపుకొని వారిని అణచివేయుటకు సంకో చింపరనియు తేటమైనది. ఇందుకు తగినట్లుగా వారు కట్టు బాట్లు చేసుకొన ప్రారంభించిరి.

### *** కాంటనులో కమ్యూనిస్టు ప్రభుత్వము ***

1927 ఆగష్టు 1 వ తేదీనాటికి ఈ ప్రయత్నములు పూర్తియైనవి. అనేకమంది జాతీయవిప్లవసేనా నాయకులు కూడా వీరిలోనికి వచ్చిరి. కమ్యూనిష్టు సేనానులు చూటిన్, హూలంగు అని వారల క్రింద ఈ సేనలు తిరుగబడి క్యూమిం టాంగుపక్షమును కియాంగ్సరాష్ట్రరాజధాని యగు నాంచాంగు నగరమున ఓడించెను. ఆరువారములలోనే క్వాంగుటంగు రాష్ట్రములో స్వాటోనగరమువరకును పోయి ఆ నగరము నాక్ర మించుకొనిరి. ఈ సమయమున క్వాంగుటంగు కియాంగ్సి రాష్ట్రముల సేనానులు తమలో తాము పోరాడుకొనుచుండిరి. దీని నాధారముగా గొని ప్రజలఉత్సాహము నూతన చేసు కొని క్వాంగుటంగు రాష్ట్రరాజధాని యగు కాంటనులో వీరు కమ్యూనిష్టుప్రభుత్వమును స్థాపించిరి.

డిసెంబరు 11 వ తేదిని వీరిమీద తిరుగుబాటు లేచెను. కాని కమ్యూనిష్టు పార్టీవారు మధ్యతరగతులవారినుండి ఆ యుధములను పెరుకుకొనిరి. పోష్టు, టెలిఫోను, టెలిగ్రాఫు, పోలీసు బేరక్సు మొదలైన శాఖలన్నిటినీ తమ ఆధీనములోనికి తీసుకొనిరి. క్యూమింటాంగు ఆఫీసులన్నింటినీ కాంటనులోనికి

మార్చి వేసిరి. 12 వ తేదిని సూచావోచిన్ అధ్యక్షతక్రింద కాంటను సోవియటు ప్రభుత్వమును ప్రకటించిరి. సూచావోచిన్ దూరముగ నుండుటచేత చాంగుఫెయిలే అను సేనాని ఆక్టింగు అధ్యక్షునిగా నియమించిరి ; కాని ఇతనిని కూడ యెవరో హత్య గావించిరి.

తరువాత కాంటను కమ్యూను ప్రకటింపబడెను. దీని వల్ల వివిధసంఘములకు వివిధసౌకర్యములు ఈయబడినవి.

కార్మికులకు : దినమున కెనిమిదిగంటలపని, యెక్కువ కూలులు, పనివారల పనులను పనివారే తనిఖీచేసుకొనుట, నిరుద్యోగులకు తాము ఉద్యోగములోనుండిననాడు తెచ్చుకొనుచుండిన సంపాదనలనుబట్టి నిర్ణయించబడిన సహాయములు. విప్లవ ప్రతికూల ట్రేడు యూనియనులను రద్దుచేయుట.

కర్షకులకు : భూస్వాములకు భూమిలేకుండాచేసి కర్షకుల కందరుకును పంచిపెట్టుట, వడ్డీవ్యాపారస్థులకు వీరియ్యవలసిన ఋణములను రద్దుచేయుట, దుర్భరములగు పన్నులను తీసివేయుట, గ్రామాలలోను జిల్లాలలోను సోవియటు సంస్థలను స్థాపించుట.

సిపాయీలకు : విప్లవపక్ష సైనికులకందరకు భూముల నిచ్చుట, వారి బసలు దుస్తులు ఆయుధములు మొదలగునని మేలుతరములుగా చేయుట, వారి జీతములు నెలకు 12 నుండి 20 డాలర్లకు హెచ్చించుట, కర్షకకార్మికుల రక్తవర్ణసేన (రెడ్ ఆర్మీ) ల నేర్పరచుట.

### *** బూర్జువా, కమ్యూనిస్టు కలహములు ***
### 1928 మొదలు 1936 వరకు

1928 మొదలు 1936 వరకు చీనాలో కమ్యూనిస్టు, బూర్జువా పక్షములకు నిరంతర యుద్ధములు జరుగుచునే యుండెను. క్యూమింటాంగు లేక నాన్‌కింగు ప్రభుత్వమునకు చియాంగు కెయిషేకు అధ్యక్షుడు. తక్కినపక్షములు కమ్యూనిష్టు నాయకుల అధికారముక్రింద ఉండెను. ఈపక్షములు దినదిన ప్రవర్ధమాన శక్తియుక్తము లగుచుండెను. వీని నణచుటకు చియాంగు కెయిషేకు 6 యుద్ధములకు తక్కువ కాకుండా ఒనరించెను. ఒకయుద్ధము నందును అతనికి జయము కలుగలేదు సరేగదా కమ్యూనిష్టు ప్రభుత్వము క్రిందికి అనేక జిల్లాలు జారిపోవుచుండెను.

### *** మొదటియుద్ధము ***

మొదటియుద్ధము 1930 అక్టోబరునుండి 1931 వరకును సాగెను. ఈయుద్ధములో చియాంగు కెయిషేకు స్వయముగా సేనలను నడిపించి మూడుమాసములలో విప్లవకారులను కలికములోనికి కానరాకుండా చేయుదునని ప్రగల్భములు కొట్టెను. కాని టుంగుకూ యుద్ధములో అతను పూర్తిగా ఓడిపోయెను. 1928 లో 10,000 సైనికులుగల కమ్యూనిష్టుసేన ఈయుద్ధము తరువాత 62,000 వరకు ప్రబలెను. వీరిలో సగముకంటె యెక్కువమందియొద్ద ప్రశస్తమైన ఆయుధములు తుపాకులు ఉండెను.

### *** రెండవ యుద్ధము ***

అయినను చియాంగు కెయిషేకు నిరాశ చెందలేదు. విదేశ ప్రభుత్వములు అతని ఆడియాశలను పెంచుచుండెను. వారి యండ చూచుకొని అతను వెంటనే రెండవ యుద్ధమును ప్రారంభించెను. ఈయుద్ధములో కూడ చీనా యెఱ్ఱసేనలకే జయము సిద్ధించెను. 13, 28, 54 నెంబర్లుగల సుప్రసిద్ధ క్ష్యూమింగుటాంగు దళములు పరాజితము లైనవి. ఎఱ్ఱసేనలు కియాంగ్సీ రాష్ట్రములోనికి ప్రవేశించి, అందులో ముఖ్యమగు కిగాను నగరమును స్వాధీనము చేసుకొనెను. తరువాత రాజధాని నగరమగు నాంచాంగు లోనికి ప్రవేశించెను. హూపే, హోనాను జిల్లాలలో సోవియట్టు ప్రభుత్వములను వీరుస్థాపించినందువల్ల చియాంగు కెయిషేకు తన సేనలను కియాంగ్సీ రాష్ట్రమునుండి పూర్తిగా తీసుకొని పోవలసివచ్చెను.

### *** మూడవ యుద్ధము ***

1931 వేసంగి కాలములోనే మూడవయుద్ధము ప్రారంభమాయెను. చియాంగు కెయిషేకు తన ముప్పది దళములను ఒక్కచో ప్రోగుచేసి మూడు మాసములలోగా విప్లవమును రూపుమాపకున్నచో ఆత్మహత్యచేసు కొందునని ప్రతిజ్ఞచేసెను. మూడవసారికూడ అతనికి సంపూర్ణ పరాజయమే సిద్ధించెను. విప్లవదళములు కియాంగ్సీ రాష్ట్రము నందలి కెంబో నగరమును స్వాధీనము చేసుకొని పారిశ్రామిక నగరమగు హాంకోను

ముట్టడింపబోయెను. దీనితో వారిసేనలు మరీ వృద్ధికాజొచ్చెను. కాని చియాంగు కెయిషేకు తనమాట నిలబెట్టు కొనలేదు, ఆత్మ హత్యా గావించు కొనలేదు.

*** నా లు గ వ యు ద్ధ ము ***

1932 నుంచి చియాంగుకెయి కష్టము లినుమడించెను. చీనాలో విప్లవదళములు వృద్ధి యగుచుండుటయు తనకు కష్టము లధికమగుచుండుటయే గాక జపానుకూడా చీనాకు ప్రక్కలోని బల్లెమై క్రిందను మీదను కూడా పొడవజొచ్చెను. షాంఘైనగరమును నావలతోను విమానములతోను యెదురు కొనుటయే గాక చీనానుండి మంచూరియాను విడదీసి దానికి "మంచూకో" అని ఒక క్రొత్తనామధేయమును పెట్టెను. 1911 లో చీనా సామ్రాట్టు పదవినుండి భ్రష్టుడుగా చేయబడి దిక్కులేక తిరుగుచుండిన హెన్రీపూయిని మంచూకో సామ్రాట్టుగా వొనరించెను. ఈ సమయమునందే విదేశప్రభుత్వములు కూడ దక్షిణనగరములపై బాంబులు విసరి అల్లకల్లోల మొనరించుచుండెను. చియాంగుకెయిషేకు అవతల జపాను నెదురు కొనునా, ఇవతల విదేశప్రభుత్వములతో ఢీకొనునా? రెండును మాని సోవియటు విప్లవులపై తిరిగీ యుద్ధమును అతడు ప్రారంభించెను. విదేశ, జపానుప్రభుత్వములతో ఢీకొనుట కష్టమనియు, చీనా విప్లవులనే చితుకగొట్టవచ్చుననియు అతడూహించి, నాల్గవయుద్ధమును మొదలుపెట్టెను.

కాని చీనావిప్లవపక్ష మంతసులభముగా ఓడిపోవునా ? ఇప్పటికే కియాంగ్సీరాష్ట్రమంతయు వారి స్వాధీనమైనది. 1931 నవంబరు 7 వ తేదినాడే అక్కడ జూయికిన్ రిపబ్లికు స్థాపించబడి కాంటనుకమ్యూను పడిపోయిన కొరతను పూర్తిచేసినది. కనుక ఈ నాలుగవయుద్ధము కూడ ఇంతకు ముందరి మూడుయుద్ధములవలె అతనికి పరాభవమునే కూర్చినది. అవతల ఉత్తరచీనాలోనూ అతని ప్రతిష్ఠపోయినది. దక్షిణమున తన సేనలకు దెబ్బలు తగులుచున్నవి. ఏమిచేయుటకును అతనికి పాలుబోలేదు. హూపే, హోనాన్, ఆన్హూ లెయిరాష్ట్రములు కూడా సోవియట్లు ఆధీనమైనవి.

## *** అయిదవయుద్ధము ***

అయినను చియాంగుకెయిషేకు సుప్రశస్తసేనాని. అతనికి చీనా పూంజీదారుల సహాయమేకాక జపాను, విదేశప్రభుత్వముల మద్దత్తుకూడా ఉన్నది. వెంటనే అతడు 8 లక్షల సేనను జాగ్రతపెట్టెను. కాని సోవియటుసేనలు, వర్గములు ఇట్టి బెదరింపులకు లొంగునవికావు. చియాంగుకెయిషేకు అయిదవయుద్ధము నింకను ప్రారంభించకముందే యెఱ్ఱసేనలు ఫెచ్వానురాష్ట్రములో అకస్మాత్తుగా ప్రవేశించెను. నాన్కింగు ప్రభుత్వమునకు చెందిన రెండుదళములను, క్వాంగుటంగుకు చెందిన ఆరు దళములను కలిపి మొత్తముమీద క్వ్యాంగు టాంగుకు చెందిన 37 దళములను యెఱ్ఱసేనలు ఓడించి, 4 లక్షల

రైఫిలులను, 190 ఫిరంగులను, 5000 మిషీనుతుపాకులను 12 విమానములను, అనేకము వైరులెసు పరికరములను స్వాధీనము చేసుకొనెను. ఈ యుద్ధానంతరమున సోవియటుసేనలు 2 లక్షలవరకు పెరిగినవి. 300 తాలుకాలలో సోవియటులు వ్యాపించిరి. 8 కోట్లు ప్రజలు వీరియాజ్ఞప్రకారము వర్తింప జొచ్చిరి.

*** ఆరవ యుద్ధము ***

అప్పటినుంచి చియాంగుకెయిషేకు ఆరవయుద్ధమునకు సన్నాహములు చేయుచుండెను. చీనాపరిశ్రమలను, విమానములను బాగుచేయు మిషతో అమెరికావారు అతనికి 55 కోట్ల డాలర్లను ఋణముగా ఇచ్చిరి. కాని ఈ ఋణముయొక్క ప్రధానుద్దేశ్యము చీనా అభివృద్ధి కాదు. సోవియటు రిపబ్లికు యొక్క విధ్వంసము. ఇదికాక జర్మనీ, జపానుదేశములు మంచి సైనికసలహాదారులను, అమెరికా, కనడా, ఇటలీదేశములు సుప్రసిద్ధ వైమానికదళ నిర్వాహకులను పంపించిరి. 1933 సెప్టెంబరునాటికి చియాంగుకెయిషేకుసేన 10 లక్షలు. వీరిలో 4 లక్షల 40 వేల మందిని చీనా రిపబ్లికుయొక్క మధ్యభాగమునందే అతడు కేంద్రీకరించెను. వీరికి 300 విమానములు, అసంఖ్యాకములగు తుపాకులు, గ్యాసు బాంబులు ఇయ్యబడెను.

సెప్టెంబరులో యుద్ధము ప్రారంభమాయెను. కాని 1934 మేయి జూనుల నాటికి యెఱ్ఱసేనలు క్వ్యాంగుటాంగు యొక్క 7 దళములను సర్వనాశనము చేసెను. 50,000 మంది

మరణించిరి. లక్షమందికి గాయములుతగిలి కాళ్లు చేతులు విరిగినవి ; 12 వేలమంది ఖైదీలయిరి. కాని యెఱ్ఱసేన 2 లక్షల నుండి 2, 60,000 కు పెరిగినది.

ఈయుద్ధమింతటితో ఆగలేదు. విప్లవపక్షమునకు సేనల యొక్క ఆవశ్యకతయు ప్రాధాన్యమును బాగా తెలిసినది. చీనా సోవియటు సేనల హెచ్చించి మంచి శిక్షణము నిప్పించుటయందే తమ శ్రద్ధ నంతటిని వారు కేంద్రీకరించిరి. సేనల బాగుపరచిన తరువాత రివల్యూషనరీ మిలిటరీ కౌన్సిలువారి సలహాప్రకారము వారు మధ్యజిల్లాయగు కియాంగ్సీని విడచిపెట్టి పశ్చిమ ప్రాంతములలో జొరబడిరి. 1934 అక్టోబరులో వీరు చియాంగుకెయిషేకు యొక్క 8 లక్షల సేనలమధ్యనుండి యుద్ధముచేయుచు దూరుకొనిపోయి 1935 జనవరి నాటికి క్వాంగ్సీరాష్ట్రమునందలి క్వెయిలిననగరమును చేరిరి. అక్కడనున్న క్వ్యామింగుటాంగు సేనల నోడించిరి. క్వెయిచోరాష్ట్రమునందలి క్వెయిటెంగు నగరమునుదాటి ఫిబ్రవరి మధ్యభాగమునాటికి స్వెషాను ప్రాంతమును ముట్టడించిరి. ఏప్రిల్ వరకు వారెన్నో యుద్ధములొనరించుచుండిరి. దీనితో చియాంగుకెయిషేకుయొక్క 8 వ దళముకూడా ఓడిపోయినది. వాంగుకాయిలే అను మరియొక సేనానియొక్క అసంఖ్యాక దళములును ఓడిపోయినవి.

పిమ్మట యెఱ్ఱసేనలు యున్నానురాష్ట్రములో ప్రవేశించి అక్కడ సోవియట్టు సభలనేర్పాటుచేసెను. తరువాత షెచ్వాను

రాష్ట్రములో ప్రవేశించి అచ్చటనున్న సోవియట్టు సేనాని హ్యూహిస్సియాంగుషేను సేనలను కలుసుకొనెను. క్వాయిచో, షెచ్వాను, సికాంగు, యున్నాను, కాన్సూ, షాన్సీజిల్లాలను చేర్చి ఒక పెద్దసోవియటు రాష్ట్రమును నిర్మించెను. ఈవిధముగా ఇప్పటికి 398 జిల్లాలలో సోవియటు ప్రభుత్వము నెలకొల్ప బడినది. ఇప్పటికి, యెఱ్ఱసైనికుల సంఖ్య 5 లక్షలు. వీరిక్రింద 19 రాష్ట్రములున్నవి. వీటి పేరులు కియాంగ్సీ, క్వాంటంగు, ఫ్యూకీన్, షెకియాంగు, ఆన్వ్హెయి, హోనాను, హ్యూపె, హ్యూనాన్, షెచ్వాను, క్వాయిచో, యున్నాను, సికాంగు, షెన్సీ, షాన్సీ, కాన్సూ, హోప్యేపేయి, ఫెంగ్టీను, కిరీను, హైలంగుకియాంగు.

*** జపాను ప్రతికూల పక్షములు ***

18—9—1931 తేదిని చీనాలో ఒక పెద్దఖండమును జపాను ఆక్రమించుకొని మంచూకో సామ్రాజ్యమును స్థాపించి నది. మరి నాలుగేళ్లవరకు ఈవిజృంభణము ఇట్లే సాగినది. చీనాలో సుమారు సగము భాగము జపాను సామ్రాజ్యము క్రిందనో సైనికదళములక్రిందనో నలిగి వారికి లొంగిపోయినది. మంచుకో తరువాత జహోలు స్వాధీనమైనది. పిమ్మట చీనా "పెద్దగోడ" (గ్రేట్ వాల్) చుట్టునున్న ప్రాంతమగు షాంఘు యిక్వాను స్వాధీనమైనది. తరువాత లియాంగుటంగు జిల్లాలు నిస్సైన్యములు నిరాయుధములు చేయబడినవి. పిమ్మట సూయనును, చాహార్, హోపేయి రాష్ట్రములను జపాను

ఒకటిగాచేసి చీనా ప్రభుత్వమునుండి విడదీసి "ఉత్తర చీనా స్వతంత్ర పరిపాలనాసభ" క్రింద ఉంచినది. అటు తరువాత హోపే, షాంటంగు, షాన్సీరాష్ట్రముల నంటియున్న ప్రదేశము లను ఆక్రమించినది. వీనినన్నింటిని వలసరాజ్యముగా చేసు కొనుటయే జపాను సంకల్పమని టనాకా మెమోరాండమువల్ల విశదమగుచున్నది. ఇవే వలసరాజ్యములైనచో తక్కిన ప్రాంత ములుకూడ సులభముగ జపాను స్వాధీనమగుననుట నిస్సందే హము.

చీనా సంతటిని ఈవిధముగా జపాను మ్రింగివేయు చుండగా క్యూమింగుటాంగు ప్రభుత్వ మేమిచేయుచున్నది? చియాంగుకెయిషేకు, వాంగుచిన్‌వెయ్, చాంగుహ్సియూ లియాంగు మొదలగు క్యూమింగ్టాంగు సేనానులు జపాను నెదు ర్కొనలేదు సరేగదా, దానిని ప్రతిఘటింప నిశ్చయించుకొనిన కమ్యూనిష్టు దళములను రూపుమాప ప్రయత్నించుచున్నారు. దీనికంతటికిని వారు ఒకేకారణము చెప్పుచున్నారు. దేశ ములో శాంతి నెలకొననిదే విదేశప్రభుత్వములను తరుమ వీలు లేదట. ఇందుకై చీనా జపానుల పరస్పర ఆర్థిక రాజకీయ సహాకారము అవసరమట. కనుక జపాను ఆజ్ఞ ప్రకారము చీనాలో కమ్యూనిష్టు వాసనలు లేకుండాచేయుట ముఖ్యమట. ఇట్లుచేయుట వలన చీనా అంతటిని పూర్తిగా జపాను వలస రాజ్యముగా చేసి మహాద్రోహ మొనరించుచున్నామని వారు గుర్తించకున్నారు.

## *** అఖిల చీనా ప్రజా పరిపాలక పక్షము ***

జపాను శృంఖములలో చీనా చిక్కుకోకుండా కాపాడవలెనని తాపత్రయము పడే పక్షము చీనాలో ఒక్కటే ఉన్నది. అదియే చీనా సోవియటు రిపబ్లికుపక్షము. చీనా ప్రజలనందరినీ తనతో యేకీభవించి జపాను నెదిరించుమని అది యెంతో ప్రబోధము చేయుచున్నది. క్యూమింగ్టాంగు సోవియటు జిల్లాలతో జోక్యము కలిగించుకోకుండా ఉండేపక్షమున పైని చీనాప్రభుత్వముతో సోవియటులు యేకమై జపాను నెదిరించగలమని వారు వాగ్దానము చేయుచున్నారు. చీనాప్రజలందరికిని వాగ్స్వాతంత్ర్యము, ముద్రణాస్వాతంత్ర్యము, సంఘస్వాతంత్ర్యము, ప్రదర్శనాస్వాతంత్ర్యము ఇచ్చుటకు తాము తోడుపడెదమని కూడా వారు వాగ్దానము చేయుచున్నారు.

ఇప్పటికే సగము చీనా, జపాను కాలిక్రింద పడినది మిగిలినదికూడా పడిపోయి చీనా జాతీయస్వాతంత్ర్య మడుగంటకుంటూ ఉండవలెనంటే చీనా సత్వరముగా ఏదో ఒక నిశ్చయమైన మార్గమునకు రావలెను. ఇందుకై కూడా సోవియటుపక్షములే ప్రయత్నము చేయుచున్నవి. చీనాప్రజలలో యెవరెవరి కెన్ని అభిప్రాయభేదములు సిద్ధాంతభేదము లున్నను వాని నన్నింటిని లక్ష్యముచేయక అందరును యేకమై జపానును ప్రతిఘటించవలెనని వారు ప్రబోధమును చేయుచున్నారు. "అఖిల చీనాపరిపాలనము" ను స్థాపించి సోవియట్టులతోను, జపాను ప్రతికూల మంచూరియా నివాసులతోను

ఒక ప్రచండమైన పక్షము నెలకొల్పవలెనని వారు తెలుపుచున్నారు. వీరందరును కలసి జపాను ప్రతికూల అఖిల చీనా సేనను నిర్మించవలెనినిన్ని, అది సోవియట్టుల యెఱ్ఱసేనల తోను, జపాను ప్రతికూల మంచూరియా సేనలతోను కలసి జపానును ప్రతిఘటించవలెనని వీరు ఉద్బోధించుచున్నారు. ఈ సంగతులు వీరు 1–8–1935 వ తేదిని చీనా ప్రజలకు గావించిన విన్నపమువలన విశదము కాగలవు.

ఇటువంటి సంయుక్త ప్రజా ప్రభుత్వము ఈ దిగువ వివరింపబడిన కార్యములను నెరవేర్చవలెనని వీరు నిర్దేశించుచున్నారు.

1. జపాను విజృంభణమును సాయుధబలసమేతముగా నిరోధించవలెను. జపాను ఆక్రమించుకొనిన రాష్ట్రముల నన్నిటిని తిరిగీ స్వాధీనము చేసుకొనవలెను.

2. చీనాలో కాటకములు రాకుండా చేయవలెను. నదులకు ఆనకట్టలను కట్టి నీటిని పొలములకు కాలువలద్వారా పారించి వ్యవసాయమునకు నీటి యిబ్బందిలేకుండా చేయవలెను. ఎక్కడెక్కడ కాటకము ప్రాకుచున్నను వెంటనే తక్కిన ప్రాంతములువారు సహాయమునకై గడంగవలెను.

3. జపాను సామ్రాజ్యమునకు చీనాలో ఎటువంటి ఆస్తులున్నను వానిని హరించి, జపాను ప్రతికూలసమరములకు వలయు ఖర్చులక్రింద వినియోగించవలెను.

4. దేశద్రోహులుగాను జపానుయేజంట్లుగాను రుజువైనవారి బియ్యము, గోధుమలు మొదలగు ఆస్తులనెల్లను హరించి నిరుద్యోగులు, పేదలు, సిపాయీల సహాయమునకై పంచవలెను.

5. దుర్భరమైన పన్నులను తొలగించవలెను. ఆర్థిక వ్యవహారములను నాణ్యపద్ధతిని చక్కచేయవలెను. జాతీయ ఖర్చులను మితముచేసి దూబరా వ్యవహారములను మానివేయవలెను.

6. కూలులు, జీతములు యెక్కువ చేయవలెను. కర్షక కార్మికులయొక్కయు, సిపాయీలు విద్యార్థికులయొక్కయు సంసారములను అభివృద్ధిపరచవలెను.

7. ప్రజలందరకును సామాన్యప్రాథమిక హక్కుల నొసంగవలెను. రాజకీయఖైదీల నందరను విడుదలచేయవలెను.

8. ప్రజలందరకు ఉచితముగ విద్య నేర్పవలెను. పిల్లలకు బడియీడు గడువగానే జీవనోపాధిమార్గములు కల్పింపవలెను.

9. చీనాలో నివసించుచున్న వివిధదేశీయులకును సమానహక్కులు ఒసగవలెను. చీనాలో నివసించు విదేశీయులయొక్కయు, విదేశములలో నివసించు చీనాప్రజలయొక్కయు హక్కులను ఆస్తులను ఇండ్లను వృత్తులను సంరక్షించవలెను.

10. జపాను సామ్రాజ్య తత్త్వవిరోధులగు వారందరి తోను స్నేహములు చేయవలెను; ముఖ్యముగా జపానుకార్మికులు, కొరియా, ఫార్మోజా మొదలగు దేశముల ప్రజలతో వీరు స్నేహముగా ఉండవలెను. వీరందరికి ఒక్కరీతి శత్రువగు జపానుప్రభుత్వముతో యుద్ధముచేయవలెను.

11. చీనా జాతీయవిముక్తి ప్రయత్నములయెడ సహాకారమును చూపు జాతులన్నింటియొక్క సమ్మేళనము నొకదాని నేర్పరచవలెను; మరియు చీనా జపానులకు యుద్ధము సంభవించునెడల యే పక్షమునందును చేరక ఉదాసీనతటస్థభావముతో వర్తింపగల జాతులు ప్రభుత్వములు అన్నిటితో స్నేహసంబంధముల నేర్పరచవలెను.

ఈ విన్నపము జపాను ప్రతికూలపక్షముల వారికందరికిని బాగా నచ్చినది. చీనా ఈశాన్యప్రాంతము లందున్న "సంయుక్త జపాను ప్రతికూల సేన" వారు? మంచూరియాలో పితూరీలు లేపి జపానుదేశమును రెచ్చగొట్టుచున్న స్వచ్ఛంద సేవకదళముల వారు; క్వ్యామింగుటాంగుక్రిందనే ఉన్న వేలకొలది కర్షకకార్మికసైనిక విద్యార్థికదళములవారు ఈ సన్నాహమునకు చేయూత నిచ్చుచున్నారు. షాంఘై, కాంటను, హాంకో, చాంగ్షా, టీన్‌స్టిను, పీపింగు, ఫెంగ్టీను, హార్బిన్ మొదలగు పారిశ్రామికనగరములలో జపాను సామ్రాజ్య ప్రతికూలములగు సమ్మెలు లేచుచున్నవి. షాంఘై, కాంటను, ఫ్వ్యాచో, స్వాటో మొదలగు నగరములలో డాకులలో పనిచేసే వారు

జపాను వస్తువులను, జపానుయుద్ధ పరికరములను చేతులతో తాకనైన తాకమని ప్రతిఘటించిరి. షాంఘుకయివాను, జెహోలు నగరములను జపాను అణచివేయ బూనినప్పుడు గనుల పనివారు తమసుత్తులను, కర్షకులు తమకొడవళ్లను పట్టుకొని జపానువారి నెదిరించుటకు నిలబడిరి. క్వాయింగుటాంగు సేనలుకూడా తమ సేనానులు ఒసంగిన దేశద్రోహాకరములగు ఆజ్ఞలను తిరస్కరించి తమ తుపాకులను జపానువారిమీద కే గురిపెట్టిరి. జపాను సామ్రాజ్యతత్వము నెదిరించుటకును జాతీయనీతి సంరక్షణమునకును చీనాయంతయు ఒక్కపెట్టున కృత నిశ్చయముతో నిలచియున్నది.

గత రెండుసంవత్సరముల చీనాచర్యలను తిలకించిన వారికి చీనా ఉద్యమములో ఈ దిగువ తెలుప బడిన ప్రధాన లక్షణములు గోచరింప గలవు:

1 చీనాలో జపాను ప్రతికూలసేన 5 లక్షల వరకు ఉన్నది. ఇందలి సైనికులందరూ కర్షక కార్మికులే. ఫెంగ్టీను నగరము నందలి గనుల పనివారలు రైల్వే పనివారలు జపాను ప్రతికూల మంచూరియా పితూరీ దారులతో కలసి పోరాడిరి. కొరియాకును కిరీనుపాన్షేకు, హ్వాటీను రాష్ట్రముల తూర్పు పశ్చిమ భాగములకును మధ్యనున్న చీనా రాష్ట్రములలోని కర్షక కార్మికులు "జపాను ప్రతికూల జనసముదాయపు సేన" లో చేరుటయేకాక "ప్రజల విప్లవ ప్రభుత్వము" నొక దానిని నెలకొల్పిరి. వారు ఈదిగువ ప్రణాళికను అవలంబించిరి.

(అ) మంచూరియాలో జపాను సామ్రాజ్యము వారి నావిక సైనిక వైమానిక స్థానములనెల్ల నిర్మూలించుట.

(ఆ) "ప్రజల విప్లవసేన" లో "మంచూకో సైనికు లను" లీనము చేసుకొనుట.

(ఇ) "మంచూకో" జపాను ప్రభుత్వములు నన్నింటిని తిరస్కరించుట.

(ఈ) "మంచూకో" లో జపాను సామ్రాజ్య హితాభి లాషులగువారి ఆస్తులనెల్ల హరించి జపాను ప్రతికూల యుద్ధ కార్యములకై వినియోగించుట.

(ఉ) ప్రజల ప్రచండదీక్షను పెంపొందించి సహకారి యుద్ధముల లోనికి వారిని పురికొల్పుట.

(ఊ) గ్రామములలో కర్షకసభలను స్థాపించుట.

(ఋ) శత్రువును ఓడించుటకై కర్షక కార్మిక సైనిక విద్యార్థికులను సంయుక్త ప్రతిఘటన సంఘముగా యేర్పాటు చేయుట: మూడుషరతులమీద జపాను ప్రతికూల సంఘము లలో చేరుట. వీనిలో మొదటిది, జపాను మంచూకో ప్రభుత్వ ములతో తీవ్రముగా పోరాడి వారికేవిధముగాను లొంగిపోని యేర్పాటులు చేయుట. రెండవది, జపాను ప్రతికూల సైనిక రాజకీయ సమరములలో కర్షక కార్మిక సైనికులకు సంపూర్ణ సహాయము చేయుట కంగీకరించుట. మూడవది, ప్రజలను ఆయుధోపేతులుగా చేయుట.

(ఋా) మంచూకోను గురించి లిట్టను కమిటీవారు తయారుచేసిన నివేదికను ప్రతిఘటించి, సోవియటు రష్యా ప్రభుత్వముతో కలసి యుండుట కేర్పాటు చేయుట.

(ఌ) చీనాజాతిని శత్రువులకు ఒప్పచెప్పి జాతీయ కళంకమునకు కారణమైన క్యూమింగుటాంగును, నాంకింగు ప్రభుత్వమును కూలద్రోయుట.

(ౡ) చీనా ఈశాన్య భాగము లందున్నట్టియు జపానుచే ఆక్రమింప బడినట్టియు ప్రదేశములను స్వాధీనము చేసుకొనుట, ఇతర విదేశ సామ్రాజ్య ప్రభుత్వములు ఇట్టి ఆక్రమణములు చేయకుండా చీనాను సంరక్షించుట.

(ఎ) జపాను సామ్రాజ్యమున్ను ఇతర సామ్రాజ్య పూంచీదారీ సంఘములున్ను చేరి పీల్చి పిప్పిచేయుచున్న కొరియా మాంగోలియా ప్రజలతో సన్నిహిత స్నేహరీతిని వర్తించుట.

(ఏ) ప్రపంచము నందంతటనుఉన్న కార్మిక వర్గముతో సన్నిహిత సంబంధము నేర్పరచుకొని వారందరికిని పరమ శత్రువగు సామ్రాజ్యతత్వమును యెదుర్కొనుట.

(ఐ) ప్రజల విప్లవసేనను నిర్మించి నాయకత్వము వహించుచున్న చీనా కమ్యూనిష్టు పార్టీకి సర్వవిధములను సహాయము చేయుట.

(2) చీనా గ్రామములందెల్ల జపాను సామ్రాజ్య ప్రతికూల సంఘములు, ఇతర విదేశీ సామ్రాజ్య తత్వప్రతికూల సంఘములు, ఈవిధమైన ప్రపంచసంఘముల శాఖలు, స్వకీయ

సంరక్షణా సంఘములు శాఖోపశాఖలతో వెలయుచున్నవి. సామ్రాజ్య ప్రతికూల ప్రదర్శనములు కేకలు చెలరేగుచున్నవి. విద్యార్థులందరును వీరికి పట్టుకొమ్మలై ప్రబోధమును రేకెత్తించుచున్నారు. నాంకింగు ప్రభుత్వము చేసిన దేశద్రోహ చర్యలను ప్రకటించి ప్రజాపరిపాలక సంస్థల నిర్మించుచున్నారు.

ఈవిధముగా ఒకప్రక్కను విదేశీ సామ్రాజ్యముల మీదను, వేరొక ప్రక్కను దేశద్రోహులమీదను ద్వేషము పెచ్చుపెరుగుచున్నది. సోవియట్టుతత్వ మొకప్రక్కను యెఱ్ఱ సేనలు వేరొకప్రక్కను వర్ధిల్లుచున్నవి. క్రమక్రమముగా నాన్కింగు ప్రభుత్వముయొక్క పలుకుబడి క్షీణించుచున్నది. నాంకింగు ప్రభుత్వమునకు ప్రస్తుతము నేతగను సర్వాధికారిగను ఉన్న చియాంగుకాయ్‌షేకు జపాను పక్షపాతముతో వర్తించుచున్నాడన్న కారణమున ఇతరపక్షనాయకులు చాంగు హులుగ్నాలియాంగు అతనిని అరెస్టుచేసి నెలదినములవరకు విడువలేదనిన, నాంకింగు ప్రభుత్వము పలుకుబడి యెంతవరకు తగ్గినదో విశదముకాగలదు. చియాంగుకాయ్‌షేకు తనకు జపాను పక్షపాతమేమియును లేదనియు, జపానుతో తీవ్ర విరోధము సాగింతుననియు వాగ్దానము చేసినపైన అతనిని విడుదలచేసి తిరిగీ అధికారస్థానమున నిలబెట్టిరి. నేటికిని అతనే చీనా కేంద్రప్రభుత్వమునకు అధికారి. అతను కూడా జపానుతో రగిడీ పెట్టుకోకుండా శాంతిని స్నేహమును వాంఛించుచున్నను చైనా హక్కుల కేమాత్రమైన భంగము కలిగెడి

శాంతి అక్కరలేదని ప్రకటించినట్లు 1937 జూలై 19 వ తేది కూలింగు నగరమునుండి వచ్చిన వార్తలవలన తెలియుచున్నది. చీనానుండి ఒక్కముక్కయైనను చీలిపోవుట అతనికిష్టములేనట్లు తెలిపినాడు. చీనా జాతీయత నశించకుండుటకై అతను సర్వవిధములను తాపత్రయముపడుచున్నాడు. చీనాలో యేభాగమునకుగాని అబిస్సీనియాకు పట్టినగతి పట్టకూడదని అతను భీష్మించియున్నాడు. లూకోచియావో నగరములో జపానువారు తమ సేనలు నింపినను చీనా సేనలు కూడ అక్కడ క్రిక్కిరిసియే యున్నవి. జపానుకు సంపూర్ణముగా గెలుపాశ లేనందువల్లనే శాంతిరాయబారములు కూడ నడుపుచుండుటకు కారణమని మనము ఊహింపవచ్చును. జపాను యేదో సాకుపైని ఉత్తరచీనాలో యుద్ధమును ప్రకటించినను రాయబారములమాట మరువకున్నది. చీనా కూడా జపాను రాయిబారములను తృణీకరించుచు యుద్ధమునకు సంసిద్ధముగనున్నట్లే ప్రకటించుచున్నది. ఫలితమెట్లుండునో చూడవలసియున్నది.

లును జపానులో దూరి ఇట్టిపత్రములు వ్రాయించుకొనెను. జపానులో పాశ్చాత్యవస్తువులు వర్తకము ప్రబలజొచ్చెను. జపానుకు మిగిలిన దెల్లయు జపాను జాతీయభావమే.

అంతకుముందు జపానులో అనేక సేనా నాయకులు ఒక్కొక్క భాగమున కొక్కొక్క డధిపతియై ఒకరి నొకరు నరకుకొనుచుండిరి. కేంద్రప్రభుత్వమగు షోగనువంశీయులు నామకఃమాత్రమే ఉండిరి. మికాడో అను బిరుదముగల ఆ రాజునకు జపానునాయకులపై నెట్టిచర్యలను గాని తీసుకొనుటకు సాధ్యము కాకుండెను. అయినను అతను పవిత్రమూర్తిగా మాత్రము భావించబడుచుండెను. కామె డోరుపెర్రీ చర్యల తరువాతను జపానులో ఒక అపూర్వచైతన్య ముదయించెను. మికాడోకు తిరిగీ పూర్ణాధికార మీయబడెను. అతని జండా క్రింద నిలబడి విదేశీప్రభుత్వముల నెదురుకొనుటకు తక్కిన నాయకులెల్లరును నడుము కట్టుకొనిరి. దీనినే మెయిజీ శకము అందురు. ఇది 1865 తో ప్రారంభమాయెను. రాచరికముతో పాటు పాశ్చాత్యప్రాతినిధ్య రాజ్యాంగక్రమము కూడ ప్రతిష్ఠించబడెను. ఇప్పటినుండియే జపానులో పారిశ్రామికవిప్లవము కూడా ప్రారంభమై దినదినాభివృద్ధి పొందజొచ్చెను.

పారిశ్రామికాభివృద్ధితో పాటు కార్మికుల కష్టములు కూడ పెరిగెను. పాశ్చాత్యదేశముల శుశ్రూషచేసి పరిశ్రామిక నైపుణ్యమును చేపట్టి ఉత్పత్తి నెక్కువచేసెనే గాని, ఈ ఉత్పత్తి కార్మికుల నెక్కువ కష్టపెట్టి తక్కువ కూలులిచ్చి

హించుచుండుట వల్లనే సాధ్యమయ్యెనని పెక్కురితలంపు. పారిశ్రామికముగ మాత్రమే జపాను అభివృద్ధి పొందెను కాని వ్యావసాయకముగ మునుపటిస్థితిలోనే ఉండెను. వ్యవసాయకుల కష్టములు తగ్గలేదు, రాబడి హెచ్చలేదు. జపానులో తయారైన వస్తువులను కొనుక్కొని అనుభవించుటకు జపాను కార్మికకర్షకులకు సాధ్యము కాదాయెను. ఈ సరుకంతయు విదేశముల కెగుమతి కావలసినదే. విదేశపుమార్కెట్టులన్నియు పాశ్చాత్యప్రభుత్వముల వశమునందుండెను. ఐరోపాయుద్ధము ధర్మమాఅంటూ వాటి విజృంభణము పూర్తిగా చల్లారినప్పటినుండియు జపానుసరుకు పరదేశములకు యెక్కువగా యెగుమతి కాజొచ్చెను. కాని లాభములు భాగ్యములు అన్నియును వర్తకజాతులకే తప్ప కర్షకకార్మికులకు యెక్కువగా లేకుండెను. కూలులు యెక్కువచేసీ చేయడములో వారి లాభములు కూలివారి పరిశ్రమలు మూలపడక మానవు. జపాను బాగుపడుటకెల్లయు కారణము తక్కువ కూలులిచ్చి యెక్కువ వస్తువు తయారుచేసి ఇతరదేశములకంటె సరకును విదేశపుటంగళ్లలో చౌకగ అమ్మి వాటిని గుత్తగొనుటయే కనుక జపాను కర్షకకార్మికులకు బాగుపడే యోగము లేదనవచ్చును. జపానుకీర్తిలో తాముకూడ భాగస్వాములమే యను గర్వము ఉంటున్నన్నాళ్లు వారు దారిద్ర్యముతో నీల్గగలుగుదురు కాని వర్గచైతన్య ముదయించిన తరువాత ఇది సాధ్యముకాదు. జపానులో వర్గచైతన్యము కూడ ఉదయించినది.

వారుకల్ల బొల్షిబోధనలతో ఊరకొనకున్నారు. సోవియట్టు సిద్ధాంతములు వారి తలలకు కూడ యెక్కుచున్నవి.

జపానుకు పారిశ్రామిక విప్లవముతోపాటు విదేశములతో రంధికూడా యేర్పడినది. లంకాషైరు వర్తకము క్షీణించుటవలన బ్రిటనుకు జపానుపై ఈర్ష్యపొడమినది. ఇరాకు, టర్కీ, పెర్షియా, కెన్యా, ఉగండా రాష్ట్రములు జపాను వస్తువులనే కొనుటవలన బ్రిటను ఈర్ష్య మరియును వర్థిల్లినది. మెక్సికోలోకూడా జపానువస్తువులే ప్రాకుటవలన అమెరికాకు జపానుయెడల క్రోధముజనించినది. జపాను యెక్కడకువెళ్లితే అక్కడ విదేశముల జండాలు ఎగురుచుండెను. జపాను జండాకూడా విశాలప్రపంచములో యెగరకున్నచో ఈ అంగళ్లు దాని స్వాధీనములో ఉండవు. ఈ విధముగా జపానుకు సామ్రాజ్యపిపాస జనించినది. ఇందుకై సైన్యవృద్ధి, నౌకావృద్ధి, వైమానిక వృద్ధి చేసుకొనవలసి వచ్చినది. లాభములు గూబలలోనికి వచ్చినవి. ఆదా అయిన ధనమంతయు ఇందుకొరకే వ్యర్థమగుచున్నది. జపానుకు విదేశప్రభుత్వములతో నీవా నేనా యను పరాక్రమముతో డీకొనగలశక్తి వచ్చినదన్నమాట తప్ప మరేమియును మిగులకున్నది. నౌకాపరాక్రమములో గ్రేటుబ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములతో సమానమైన స్థానము జపానుకు లభించిన నేమిగాక, ఇందుకై యెంత ధనము, బుద్ధి, జనము వమ్మగుచున్నదో ఊహింపవచ్చును.

సైబేరియాలో ఒకప్పుడు జపానుసేనలు మిక్కుటముగ దిగినను, వానిని తిరిగి తీసుకొని పోవలసివచ్చెను. చీనాలో టనాకా గవర్నమెంటు పలుకుబడి హెచ్చి జపానుద్వేషము ప్రబలి జపానుదాడి ధిక్కరించబడుచున్నది. కొరియాలో జపాను ప్రతికూలతత్వము ప్రబలి జపానుకేప్టను నాకామూరా సంహరింపబడెను. దీనితో జపానుయుద్ధదాహము మరింత ప్రబలెను. యుద్ధము తప్ప ఈ కార్యములను చక్కచేయగల సాధనము వేరేలేదని అది నిశ్చయించుకొనెను. చీనా జపాను రెయిల్వే కాన్ఫరెన్సు పుసిగిపోవుటనే ఒక మిషగా తీసుకొని అది మరింత సైన్యవృద్ధి చేసుకొనెను.

మంచూరియా ఆక్రమణమున కది కంకణము కట్టుకొనెను. ఇందుకై జపానుకైన సైనికనావిక వ్యయములు 1930—31 లో 442.8 మిలియను యెన్నులు. తరువాతి సంవత్సరములో ఈ వ్యయము 454.6, 697.2, 851.8, 937.3 గా పెరిగి 1935-36 లో 1,023.0 యెన్నులాయెను. 1934—35 లో జపానుచేసిన అప్పులుకాక ఆదాయములో నూటికి 70 వంతులు ఇందు క్రిందనే ఖర్చుయ్యెను. ఇట్లే ప్రతిసంవత్సరమును అగుచుండెను. పాశ్చాత్యపూంజీదారు ప్రభుత్వములో ఉన్నంత ప్రజాభిప్రాయగౌరవమైనను జపానులో లేదు. అక్కడ సైన్యాధికారు లేదిచెపితే అదేమాట, ఎంతఅడిగితే అంత ఇయ్యవలసినదే. ఈ విషయములో ఇటలీ, జర్మనీప్రభుత్వములను మించి కూడ జపాను ఫ్యాసిస్టు అగుచున్నదనుటకు సందేహములేదు.

జపాను సేనానాయకు లెల్లరును పూర్వపుసాముకేయి తర గతికి చెందినవారు. జపానుకు కొన్ని విజయములు కలిగేదాకా వీరు బ్రిటిషుసామ్రాజ్యముతో స్నేహముగా ఉండిరి. 1904–5 సంవత్సరములో రష్యాపైని విజయము కలిగినతరువాత జపాను ముక్కున్నులు తెరచి యే పాశ్చాత్యప్రభుత్వమును లక్ష్యము చేయక తనధీమా మీదనే తానువర్తించుచున్నది. దీనికంతటి కిని కారణము జపాను ప్రభుత్వము యొక్క 30 కేబినెట్టుల లోను 11 మిలిటరీ ప్రధానుల (ప్రైముమినిష్టరులు) క్రిందను తక్కిన 19 సివిలుప్రధానుల క్రిందను నుండుటయే.

## *** జపానులో పార్టీలు ***

“ధనమూల మిదం జగత్” అని సామెత. ఏప్రభు త్వము, పార్టీ, పరిశ్రమ, నావలు, సైన్యములు వర్ధిల్లవలె నన్నను ధనము ప్రధానము. ఈ ధనము బ్యాంకుల ఆధీనము. ఈ ధనయుగములో బ్యాంకులు చేయలేని పనిలేదు. ఒక చీటీ వ్రాస్తే యేపనిపడితే ఆపని అగును. ఏపలుకుబడి కావలస్తే ఆపలుకుబడి, పరపతి కలుగును. జపానులో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు ఉన్నవి. ఒకటి మిన్సీటో, ఇంకొకటి సియూకాయ్. మొదటిదానికి మిట్సూయి బ్యాంకు, రెండవ దానికి మిట్సుబీషి బ్యాంకు మూలాధారములు. మిట్సూయి బ్యాంకు మూడు ధనవత్కుటుంబముల చేతులలో ఉన్నది. జపానులోగల పట్టు, ప్రత్తి, బొగ్గు, నూనె, చక్కెర యంత్ర

ములు, వర్తకముల కన్నిటికి వీరుపెట్టుబడి దారులు. ఇతర పరిశ్రమలు, వానిలో ముఖ్యముగా నౌకా నిర్మాణ పరిశ్రమ కంతటికిని మిట్సుబీషీ బ్యాంకు పెట్టుబడిదారు. మరిమూడు చిన్న బ్యాంకులును ఇవ్వియును కలసి సాన్వా బ్యాంకు అను పేరట ఒక సమ్మేళన బ్యాంకు లేక అమాల్గమేటెడు బ్యాంకుగా ఉన్నవి.

1928 లో వయోజన ప్రాతినిధ్య మేర్పడిన తరువాత ఈరెండు బ్యాంకులును ధనమును విరాళములను విరజల్లి నియోజకవర్గము నంతటిని స్వాధీనము చేసుకొనినవి. ఇవి రెండును ధన ప్రధానములైన పార్టీలే. కాని ధనాధికారము నకు కూడ ఒకమితమున్నది. ఒకభయంకర పార్టీలేస్తే అది దానికి తలయొగ్గక తప్పదు. జపానులో ఇట్టి టెర్రరిష్టు పార్టీ లెన్నో ఉన్నవి. వీటికికూడా సాము రేయి వంశీకులే నాయ కులు. వీరు మధ్యయుగమునాటి ఫ్యూడలు ప్రభువుల సంతతి వారు. జెన్యోషా సంఘము (నల్లసముద్రము సంఘము) 1879 ప్రాంతమున కొరియా, మంచూరియా, ఫిలిప్పైను దీవులలో రహస్యముగా యేజంట్లనుపెట్టి పనిచేసి ఆదేశమును స్వాధీనము చేసుకొనుటలో కొంత సఫలమైనది. 1901 ప్రాతంములో టోయామా అనునతడు కొకూరు యూకేయి, అనేక కాళ సర్పసంఘమును సృష్టించి రష్యాపై విజయమునకు దారి చూపించినాడు. వీరి యేజంట్లు చీనా, ఆఫ్గనిస్థానము ఫిలిపై నలు, మంచూరియాలలో పనిచేయుచుండిరి. మరియొక పార్టీ

సేనలలో తిరిగి వారికి దేశాభిమానము నూరిపోయుచున్నది. 1931 నాటికి వీరిసంఖ్య 27,60,000 వీరుకాక జపాను రిజర్విష్టు సంఘమని యింకొకటున్నది. వీరు జపానులోని బౌద్ధమతా వేశపరుల సహాయముతో జపాను సామ్రాజ్యతత్వముపైని చక్రవర్తి పైని వీరత్వముతో కూడిన పూజ్యభావమును కుదుర్చుచున్నారు. ఓదోగికాయ్, డేయినిప్పను, కొకుసూకేయి మొదలగు సంఘములు జపానులో కార్మిక విప్లవ భావములు కలుగకుండా ప్రచారమును ప్రారంభించుచున్నవి. కొందరు పార్లమెంటు సభ్యులు వీనికి సంస్థాపకులు. డేయినిప్పను సంఘము కార్మికులకును పూంజీదారులకును స్నేహము గూర్చుటకై సియూకాయి పార్టీవల్ల స్థాపించబడినది. వీరెట్టి హత్యలు దోపిడులు క్రౌర్యములు చేసినను వీరికి శిక్షలుండవు, ఇవన్నీ జపాను ప్రభుత్వ సంరక్షణమునకై ఒనరించబడినవని తోచినంత మాత్రమున చాలును. విశ్వవిద్యాలయములు వామపక్షములు చెలరేగకుండుటకై దోహదము చేయుచున్నవి. ఇటువంటి సంఘములు నేడు 600 ఉన్నవి. శ్రీమంతులు, భూస్వాములు, సేనానాయకులు అందరును వీనికి సహాయము చేయుచుందురు. ఈ విధమైన భయంకర సంఘముల కన్నిటికిని యేదోయొకరీతిని విప్లవ ప్రతికూల ధనాఢ్యమిత వాదజాతీయ సంస్థలతోను మనుష్యులతోను సంబంధముండనే యున్నది.

ఈకారణమువలన జపాను జాతీయతా సంఘట్టనకు, గౌరవభంగమునకు, సైన్యవిజృంభణమునకు, ఆశాపోషణము నకు భంగకరమైనట్లు అనుమానము కలిగించిన యెందరో ధీమంతులు, రాజకీయవేత్తలు, కమ్యూనిష్టులు, చివరకు సేనా నులుకూడ రహస్యముగ వధించబడిరన్న ఆశ్చర్యమేమి! వాషింగ్టను ఒడంబడిక వీరికిష్టములేదు గనుక హారా అనునతడు వధించబడెను. లండను నేవల్ కాన్ఫరెన్సు తీర్మానము వీరి కిష్టములేదుగనుక హామాగూచీయనునతడు వధించబడెను. జాతిసమితితో స్నేహముగానుండి లొంగిపోవుచున్నారను అను మానముచే ఇనూకాయ్, ఇనోయే అనువారలు వధించబడిరి. మంచూకోలో యుద్ధసన్నాగము లేమీా వద్దని జనరల్ నాగాటా అన్నాడట. ఇందువల్ల లెప్టినెంటు కర్నలు అయిజవా అతనిని వధించెను. ఈకర్నలును విచారణకు తెచ్చిరి. ఈవిచా రణకు వామపక్షము వారందరూ ఇష్టముగా ఉండిరి. దక్షిణ పక్షమువారికిది యిష్టములేదు. అయినను వామపక్షము లేక యెడమ పక్షము గనకే యెన్నికలలో విజయమువచ్చి వారి క్యాబినెట్టు స్థాపించబడినది. దక్షిణపక్షము లేక కుడిపక్షము వారును వారికి చెందిన యువక ఉద్యోగ సంఘమువారును, రక్తసమితి (లీగుఆఫ్‌బ్లడ్) వారును రహస్యముగా కుట్రలు పన్ని ఈక్యాబినెట్టులోని ముగ్గురను వధించిరి. ఒకనికి అపాయ కరమగు గాయముచేసిరి, ప్రధానియగు ఓకాడాయనుకొని అతని బావమరదిని చంపివేసిరి; గనుక ఓకాడామాత్రము మిగిలి

పోయెను. ఇది యంతయు, 1936 ఫిబ్రవరి 26 వ తేదిని జరిగినది. వీరు టోకియో ఆయువుపట్టుల నన్నిటిని ముఖ్యస్థానములు స్వాధీనమునందుంచుకొనిరి. తరువాత ప్రభుత్వమునకు లొంగిపోయినను, వీరిపరతుల నన్నింటిని క్రొత్త ప్రధాని అంగీకరించిన తరువాతనే క్రొత్త క్యాబినెట్టు యేర్పడినది. జపాను ప్రభుత్వము వరుస ఈరీతిని ఉండును.

ఇవిగాక కొన్ని సక్రమాభివృద్ధి సంఘములు లేకపోలేదు కాని ఇవి లేచినవెంటనే అణగ ద్రొక్కబడు చున్నవి. సేనుకాటయామా 1897 లో రెయిల్వే లేబరు యూనియనును స్థాపించి ఒక గొప్ప సమ్మెకట్టు నడిపించెను గాని 1900 లో ట్రేడు యూనియను లెచ్చుటను ఉండరాదని ఒక పోలీసు చట్టము ప్యాసు చేయబడెను. 1912 లో టోకియో ట్రాము పనివారలు, గనుల పనివారలు, ఓడల పనివారలు, అచ్చాఫీసు పనివారలు, పడవల పనివారలు సమ్మెలుకట్టి కొంత విజయము నందిరి. 1918 లో వ్యవసాయపు పనివారలు కూడా చేరగబడిరి. ఈ విధముగా ప్రజా ఉద్యమములు కూడా జపానులో చెలరేగు చున్నవి. కాని గవర్నమెంటువారి చర్యల వల్లను, కుడి యెడమ పక్షనాయకుల భేధాభిప్రాయముల వల్లను నవి బలవంతములు కాజాలకున్నవి. అయినను 1932 జపాను ట్రేడు యూనియను కాంగ్రెసు లెక్కల ప్రకారము చూచిన యెడల నూటికి 79 గురు కార్మిక సంఘములవారు కాంగ్రెసులో నున్నట్లే తెలియుచున్నది. అయినను జపాను కార్మికులలో

నూటికి పదిమంది యైనను అసలు కార్మిక సంఘములలోనే చేరలేదు. సోషలుడెమొక్రటికుపార్టీ, జపాను సోషలిస్టు పార్టీలలో మొదటిది స్థాపించ బడిన వెంటనే అనగా 1891 లోను, రెండవది స్థాపించ బడిన మరుచటి సంవత్సరములో అనగా 1907 లోను అణగ ద్రొక్కబడినవి. 1912 లో స్థాపించ బడినను ఆయికాయి సంఘము కొంత స్నేహ సంప్రదాయ ముతో వర్తించుచున్న కారణమున అసలే అణగ ద్రొక్క బడకుండా కాస్త కొనయూపిరితో జీవించు చున్నది. 1936 ఫిబ్రవరిలో స్థాపితమైన మిన్సీటీ పార్టీ ప్రభుత్వములో ప్యాసిస్టు ప్రతికూల పక్షమువారు 204 గురు ఉండగా అపోజిషను పక్షమువారు 174 గురు ఉన్నారు. ప్యాసిస్టులకు ప్రతికూల ముగా వోటులిచ్చిన కొందరిమీద బాంబులుకూడా విసర బడినవి.

జపానులో యే పక్ష ప్రభుత్వ మటు ఉండనీ, అది సైన్యమునకు కావలసిన ఖర్చుల నన్నిటినీ చెల్లించు చుండ వలసినదే. వాణిజ్య మంత్రులందరూ, యుద్ధ, నావికా మంత్రుల చేతులలో కీలుబొమ్మలు. జపానులో అన్నిటి కంటెను ప్రధానమగు పరిశ్రమ, యుద్ధపరికరముల పరిశ్రమయే, కనుకనే వారి ధాటీ ఈరీతిని చెల్లుచున్నది.

### *** చీనామీఁదకన్ను ***

జపానులో కలిగిన నూతనపాశ్చాత్యజాతీయ చైతన్య మూలకముగా జపాను జనసంఖ్య హెచ్చినది; పరిశ్రమలు పెరిగినవి; సైన్యములు యుద్ధనావలు వృద్ధియైనవి. జపానువారు నివసించుటకును బాగుపడుటకును క్రొత్తసీమలు; సరుకులు చెల్లుటకు, ముడిపదార్థములు సంపాదించుటకు పలసరాజ్యములు; సైన్యముల పనికై క్రొత్తఅవకాశములు కావలసియున్నవి. జపాను ప్రక్కనున్న విశాలదేశము, అనేక అవకాశములను పూర్తిచేయుదేశము చీనా యైయున్నది. కనుక జపానుకళ్లు చీనామీఁద పడినవి.

చీనా ఇదివరకే అనేకపాశ్చాత్యప్రభుత్వములకు గుత్తయైయుండెను. చీనాలో కూడా ఇంతో అంతో జాతీయవిజ్ఞానము పోవియటు ఆశయములు మొలకలెత్తినవి. కనుక జపాను ఆశలు సఫలము కావలెనన్న అవతల పాశ్చాత్యప్రభుత్వములను ఇవతల చీనాప్రజలను డీకొనగల సామర్థ్యము కావలసియున్నది. జపాను తన పారిశ్రామికాభివృద్ధిని సైన్యాభివృద్ధిని కూడ ఇందుకొరకే చేయుచున్నది.

చీనాయొక్క దక్షిణ మధ్యభాగములును పసిఫిక్కు దీవులును ఇదివరకే మంచి నాగరకత పొందియున్నవి. వీనిని లోబరచుకొన్నచో తక్కిన చీనా సులభతరముగా వశ్యము కాగలదు కనుక ఈ భాగములలోనే ముందు ప్రవేశింపవలెనని జపానులో ఒకతెగ వారి అభిప్రాయము. ఈ పనికై

పూనుకొన్నచో ముందుగానే అమెరికాతోను ఇతరవిదేశ ములతోను విరోధమునకు సిద్ధముగా ఉండవలెను. జపానులో యుద్ధమంత్రివర్గము లన్నియు ఇందు కనుకూలములు.

రెండవవర్గము అనగా పారిశ్రామికప్రభువులును వర్తక శిఖామణులును చీనా వాయవ్యభాగమును ముందు స్వాధీ నము చేసుకొనవలెనని కోరుచున్నారు. ఈభాగములు సులభ సాధ్యములు, ముడిపదార్థసంపూర్ణములు, మంచి కలపదొర కును. కనుక నౌకాశాఖవారు కూడ దీనికే అనుకూలముగా ఉన్నారు. రెండువర్గములవారి యొక్కయు పరంపరాశయము చీనా నంతటిని తమ స్వాధీనమునం దుంచుకొనుటయే.

వాయవ్య చీనాలో ముడిపదార్థములు చౌక, కూలి వారలు చౌక, వస్తువులు యెక్కువగా చెల్లును కనుక 1931 కి పూర్వమే జపాను పెట్టుబడిదారులు అక్కడ అనేకబట్టల మిల్లులు, బొగ్గుగనులు, నూనెమిల్లులు మొదలైనవి పెట్టి లాభ ములు తీయుచుండిరి. మంచిహక్కులు సంపాదించి ఇదివరకే అభివృద్ధి పొందుచుండిరి. కనుక మంచూరియా సులభముగా సాధ్యము కావచ్చును. ఇది సాధ్యమైనచో అవతల రష్యాకు ఇవతల అమెరికాకు కూడ జపానుప్రక్కలో బల్లెమై యుం డును.

1894 నుంచి జపాను చీనాలో ఒక్కొక్కముక్కను తీసుకొనుచుండెను. ఆ సంవత్సరం డిసెంబరు మాసములోనే ఫార్మోజాను తీసుకొనెను. రష్యా అడ్డుతగులబట్టి కాని మం

చూరియా స్వాధీనమై యుండెడిది. 1904-5 రష్యా జపాను యుద్ధములో రష్యా ఓడిపోయినది కనుక క్వాంటుంగున్ను తూర్పు చీనా రెయిల్వే (దీనినే తరువాత దక్షిణ మంచూరియా రెయిల్వే అనిరి) చాలాభాగమున్ను జపానుకు స్వాధీనమైనవి. దక్షిణ మంచూరియా వీరి ఆటలకు ఆటపట్టు (స్ఫియర్ ఆఫ్ ఇన్ల్ఫ్లుయెన్సు) అయినది. ఈ విధముగా జపాను సామ్రాజ్యముయొక్క పలుకుబడి ఆసియాలో వృద్ధియైనది గనుకనే 1934 లో జపాను తన మన్రోడాక్ట్రిను ప్రకటించగలిగినది.

ఐరోపాయుద్ధము ప్రకటించబడగానే జపాను జర్మనీ యొక్క చీనా వలసరాజ్యములగు వెయిహీసీను, షాంటుంగులను, తత్ప్రాంతములందలి రెయిల్వేలను స్వాధీనము చేసుకొనినది. చీనాలో జర్మనీని ఒక్క జపానే ఓడించి తనసామ్రాజ్యము నీ రీతిని పెంచుకొనినది. చీనా రిపబ్లికు ప్రసిడెంటు యుఆనుషికేయిని వశీకరణ మొనర్చుకొని అతనిని చక్రవర్తిని చేయబూనినది. ఇట్లుచేసినచో గ్రేటుబ్రిటను, అమెరికా దేశములు తన నెదిరించలేరనిన్ని, అంతగా యెదిరిస్తే కాస్త సదుపాయములు చేసి ఊరుకో పెట్టవచ్చుననిన్ని జపాను ఉద్దేశిస్తూ యుండెను.

1915 లో జపాను కాళసర్పసంఘమువారు డిమాండులను పెట్టిరి. వీనిని అయిదుభాగములుగా విభజింపవచ్చును. మొదటిభాగము ప్రకారము జర్మనీని చీనానుంచి తొలగించవచ్చును. రెండవభాగము ప్రకారము దక్షిణ మంచూరి

యాను, లోపలి మంగోలియాలో తూర్పుభాగమును జపాను స్వాధీనములో ఉంచుకొనవచ్చును. మూడవభాగము ప్రకారము చీనాలో ఉన్న పెద్ద ఇనుపగనులన్నియు జపాను స్వాధీనమగును. నాలుగవభాగము ప్రకారము చీనాయొక్క దీవిని గాని, సింధుశాఖనుగాని, రేవునుగాని హార్బరునుగాని ఒక్క జపానుకే కాక మరియే యితరజాతికిని బాడుగవేయరాదు. అయిదవభాగము ప్రకారము చీనా యెల్లయు జపానుకు ఆర్థిక రాజకీయ దాస్యముచేయునట్లు బిగించును.

యుఆన్‌షి-కాయ్, ఈ డిమాండులకు లొంగుదామా మానుదామా అని చాలాకాలము తటపటాయించెను. కాని ఈ షరతులకు ఒప్పుకుంటావా లేక యుద్ధముచేస్తావా అని జపాను అంత్యసందేశమును పంపినప్పుడు అయిదవభాగము డిమాండులకు తప్ప తక్కినభాగముల కన్నిటికిని యుఆన్‌షి-కాయ్ తలయొగ్గెను. ఈ అయిదవభాగమునకైనను యుఆన్‌షి కాయ్ మొగముచూచి జపాను లొంగలేదు. బ్రిటనుమొదలగు విదేశీప్రభుత్వముల నిర్బంధ మొకటియుండుటచే ఇప్పటి మట్టుకు జపాను ఆ షరతులను ఉపసంహరించుకొనెను.

1916 లో జపాను చీనాతో ఒక ఒడంబడిక చేసుకొనెను. దాని ప్రకారము విరోధుల నెదిరించుట యందును, ఉభయుల సంరక్షణమునందును ఒకరికొకరు సహాయము చేసుకొనుటకును యుద్ధసామగ్రిని చేకూర్చుటకును ఒప్పుకొనిరి. ఈ

విధముగా చీనానిండా సేనలు, ఉద్యోగస్థులు మొదలగువారిని జపాను దించగలిగినది. యుద్ధానంతరమున జర్మనీ వలస రాజ్యమగు చీనాభాగములను చీనాకిచ్చివేయుదురను ఊహతో చీనా మిత్రవర్గమునకు 1,75,000 మనుష్యులసహాయమును ఫ్రాన్సు మెసపొటేమియా ఆఫ్రికాలకు పంపెను. కాని యుద్ధానంతరమున మిత్రవర్గమువారు చీనా కోర్కెను తీర్చక అంతకు ముందే ఆ ప్రదేశముల నాక్రమించుకొనిన జపాను తీసుకొనుట కంగీకరించిరి. అయిరోపాయుద్ధము అనాధజాతులకు స్వాతంత్ర్యమును ఎల్లరకు స్వయం నిర్ణయపుహక్కును ఇచ్చునిమిత్తమే జరుపబడినదను ప్రారంభప్రకటనలు నమ్ముకొని చీనా యుద్ధానంతరమున ఈ దిగువ అయిదుకోరికలను కోరెను. (1) చీనాలో వివిధదేశముల లాభముకొరకు ప్రత్యేకప్రదేశములు కేటాయింపబడినవి. వీనిని స్ఫియర్సు ఆఫ్ ఇన్ఫ్లుయెన్సు అందురు. మరేదేశములోను ఇట్లు లేదుగనుక వీనిని తీసివేయవలెను. (2) చీనాలో విదేశప్రభుత్వముల సేనలు పోలీసులు ఉండరాదు. (3) తపాలా, టెలిఫోను తంతిశాఖలు విదేశస్థుల స్వాధీనములో ఉండరాదు. (4) చీనాలో విదేశీయులకు స్వదేశస్థులకు కంటె మించినహక్కులు (ఎక్స్ట్రాటెర్రిటోరియల్ రైట్సు) తొలగించవలెను. (5) విదేశస్థు లాక్రమించుకొనిన ప్రదేశములను చీనా కిచ్చివేసి విదేశవస్తువులపై చీనా కిష్టమైన అనుకూలమైన రీతిని సుంకములను విధించుకొననీయవలెను. ఈ కోరికలు చాలా న్యాయమైనవి, ధర్మమైనవే. కాని వీనిని

గూర్చి ఆలోచించవలసిన అవకాశ మదికాదని ఇవి త్రోసి వేయబడినవి.

చీనాలో పాదుకొన్న తొమ్మిది విదేశ ప్రభుత్వము లకును వారిలో వారికే పడక పోవుటచేత అందరూ కలసి చీనాను సరీగా అభివృద్ధి చేతామనే మిషపెట్టి యెక్కువ సమరసగా లాభాలు పంచుకొనుటకై ఒకసభ 1921 సెప్టెంబర్లు 12 వ తేది మొదలు 6—2—1922 వరకు వాషింగటనులో జరిపి ఒక ఒడంబడికకు వచ్చినారు. ఈసభలో పాల్గొనిన తొమ్మిది దేశములు అమెరికా సంయుక్తరాష్ట్రములు, గ్రేటు బ్రిటను, ఫ్రాన్సు, ఇటలీ, జపాను, బెల్జియము, హాలండు పోర్చుగలు, చీనా. దీనిప్రకారము చీనాకు ఒక స్వయంవ్యక్తిత్వ మున్నదని అంగీకరించారు. నిజంగా చూస్తే జపాను చీనాను యెక్కడ యెక్కువ మ్రింగివేయునో అని కల్పించిన యెత్తే ఇది. జపాను ఈసంగతి తెలుసు కున్నది. జపాను ప్రధాని టనాకా అనునతడు 1926 "తనాకా ప్రణాళిక" (టనాకా మేనిఫెస్టో) ను ప్రకటించెను. చీనాలోను కొరియాలోను జపాను ప్రతికూల తిరుగుబాటులు జరిగెను. వీనిని సహించకే జపాను టనాకా ప్రకటనము చేసెనని కొందరందురు. మంచూరి యాలో బలవంతముగా సైన్యమును దింపి ఆక్రమింప వలె ననియే ఈ ప్రకటన సారాంశము. 1931 సెప్టెంబరులో మంచూరియా ముఖ్యపట్టణమగు ముక్డెను నగరమును జపాను తీసుకొని మంచూకో రాజ్యమును నిర్మించెను. బ్రిటనుకు ఇది

ఇష్టము లేకున్నను, జపాను యేవోకొన్ని సౌకర్యములను చేస్తానన్నందువలన లిట్టను కమిషనువారు ఈ ఆక్రమణమున కనుకూలముగానే 1932 లో తీర్పు వ్రాసిరి. చీనా పెద్దగోడ పొడవునను జపాను మిలిటరీ స్టేషనులను నిర్మించెను. తరువాత జహోలు, చాహారు రాష్ట్రములను తీసుకొనెను. ఈవిధముగా ఉత్తరచీనాలో జపాను యేటేటా యెంతో కొంత తీసుకొనుచునే యున్నది. జాతిసమితి దీనిని లీగ్ ఆఫ్ నేషన్సు కాస్త ఆక్షేపించినదను కారణమున జపాను సమితిని తృణీకరించి వెలుపలకు వచ్చివేసినది.

1933 లో జరిగిన టాంగుకూ ఒడంబడిక ప్రకారము చీనా, మంచూరియాను జపానుకు అర్పించినట్లే. ఈఒడంబడిక షరతు లిదివరకు బహిరంగముగా ప్రకటనము కాలేదు. ఇందులో సంతకము పెట్టిన చియాంగు కాయిషేకు జపాను స్నేహాము కొరకు చీనా నెంతవరకు ధారపోసినాడో తెలియుట కష్టము. లోపల మంగోలియాలో జపాను ప్రవేశించుటకై యెత్తులు పన్నుచున్నది. ఇందుకై మంచూకోకును ఆ దేశమునకును మధ్యనున్న 15000 చదరపుమైళ్ల ప్రదేశము అనగా జెహోలు చాహారు జిల్లాలను జపాను స్వాధీనము చేసుకొనియే యున్నది.

## *** చీ నా లో వి జ య ము లు ***

మంచూకో రాజ్యముయొక్క విస్తీర్ణము జర్మనీ, ఫ్రాన్సు, స్విజర్లెండు, ఆస్ట్రియా దేశముల విస్తీర్ణమంత ఉండును. లోపలి మంగోలియాలో దూరుదమన్నను, అమెరికాను ప్రతిఘటింతమన్నను, ఉత్తర చీనాలో మరింత దొలుచుకొందమన్నను ఈరాష్ట్రము జపానుకు మిక్కిలి అనుకూలించును.

ప్రత్యేక స్వతంత్రరాష్ట్రమను పేరేగాని చక్రవర్తి హెన్రీ పూయీ యొక్క కుటుంబ సంరక్షకశాఖ మొదలు సమస్త రాజకీయ సైనిక పోలీసు ఉద్యోగములును జపాను వారివే. జపాను వెళ్లుటకు ముందు మంచూకో దొంగల మయము; శాంతికి శూన్యము, పరిశ్రమలులేవు, వ్యవసాయము తక్కువ. జపాను దక్షిణమంచూకో రెయిల్వేను తీసుకొని ఇతర రెయిళ్లను వేయించి, పోలీసు స్టేషనులుపెట్టి శాంతి నెలకొల్పెను. మంచూకోలో నవనాగరికత నెలకొల్పుటందుకు 1932 లో జపానుకు 29 మిలియనుల యెన్నులైతే, 1934 లో 78 మిలియనులైనది. ఏటా ఈరీతినే ఖర్చులు హెచ్చుచున్నవి. మంచూకో రాజ్య స్థాపన సమయమున బ్రిటను, అమెరికా మొదలగు దేశములకు మంచూకో తలుపు తెరచియుంచి అందరకు లాభములు కలిగి స్తానని సూచించినది కాని ఇంత దండుగ అవడముచూచి ఆ తెరచియుండిన ద్వారములనుండి పూర్వపువారిని వెళ్ల గొట్టుటే కాని క్రొత్తవారిని రానీయకుండా చూచుచున్నది.

రాజ్యస్థాపన అయిన క్రొత్తరికములో మంచూకోకు సంవత్సరమునకు 40 మిలియనుల గాలనుల క్రూడుఆయిలు కావలసియుండేది. దీనిలో ⅘ అమెరికా, బ్రిటను, డచ్చి కంపెనీల వారు ఇచ్చుచుండిరి. జపాను ఈఖర్చును భరించలేక కొంత పెట్టుబడి మంచూకోలోనే పెట్టి ఫుషూను షేలు ఆయిలు తయారుచేయింప నిశ్చయించుకొన్నది. తక్కిన విదేశస్థులు ఇది అక్రమమని పెద్ద గోలచేసిరి. కాని జపాను లక్ష్యపెట్టలేదు. మంచూకోలో శాంతినెలకొల్పుట, ఫ్యాక్టరీలు కట్టుట మొదలైనవన్నీ యెంతకష్టమైనను, జపాను వీటికన్నిటికిని తెగించుకొనుట కొక్కటే కారణము. ముందు మంచూకోలో బైటాయిస్తే క్రమంగా చీనా అంతలోను పెద్దతనం వహింపవచ్చుననియే జపాను యూహ.

మంచూకో వలన జపానుకు ఉత్తరోత్తరా మంచి లాభముగా వుండునేకాని ప్రస్తుతం అవసరములకది చాలదు సరేగదా ముందుకలిగే లాభములకు ఇప్పుడు చాలావరకు దండుగపెట్టుకోవలెను. జపాను జనసంఖ్య వెయ్యికి 30 కంటె యెక్కువగా యేటా పెరుగుచున్నను వ్యవసాయ తరగతులు మంచూరియాకు వెళ్లలేదు, వెళ్లవు. వర్తకములు ఉద్యోగములుచేసి పైపైని తడుముకొనుటయే జపాను ఉద్దేశము. ఇటువంటి పనులకై ఇదివరకే చాలావరకు వృద్ధికివచ్చిన దేశము అవసరము. మంచూకో దిగువనున్న ఉత్తర చీనా అనబడు అయిదు రాష్ట్రములును అట్టివి. హూపేయి, చాహారు, స్యూయి

యాన్, షాన్సీ, షాంటంగులలో 90 మిలియనుల ప్రజలు న్నారు. అనగా జపాను జనసంఖ్యకంటె 22 మిలియను లెక్కువ. వీరు సంవత్సరమునకు 200 డాలర్ల విలువగల విదేశీవస్తువులను దిగుమతి చేసుకొనుచున్నారు. ఈసరుకంతా జపానులో తయారైనదే అయినయెడల అలాభములు కలసివచ్చుటయే కాక రానున్న యుద్ధమునకై మంచూకోలో చేయవలసిన ప్రయత్నములకది యెంతయు ఉపయోగపడగలదు. ఇదిగాక అక్కడ మంచి ఇనుము, నూనె, తగరము, రాగి బంగారము గను లున్నవి. అక్కడ మంచి ప్రత్తిపంట పండును. ఆప్రత్తి తన స్వాధీనములో ఉండినయెడల ఇండియానుండియు అమెరికా నుండియు సంవత్సరమునకు 400—500 మిలియను టన్నుల ప్రత్తి దిగుమతియగుటకు అవసరముండదు. అక్కడ పశు సంపద చాలా శ్రేష్ఠమైనది. వాటితోలు ఒలిచి చెప్పులు మొదలగు వస్తువులు తయారుచేసి ప్రపంచమున విరజల్ల వచ్చునని జపాను ఊహ. రెయిల్వేలు సిద్ధముగాఉన్నవి గనుక రాకపోకలు రక్షణలుకొరకై తడములాడు కొననక్కరలేదు. యుద్ధసమయమున జపానుకు ఆహారము పోనీయకుండ చుట్టి వేతమని అమెరికా రష్యాలు తలచుచున్నవి. ఉత్తర చీనా రేవులు జపాను చేతులలో వుండినయెడల ఆపని సాగనేరదు. లోపలి మంగోలియాలోనికి సెంట్రలు ఆసియాలోనికి, టిబేటు లోనికి యెగబ్రాకవలెనంటే ఇది చాలా అవసరము.

మంగోలియాలో ఇంకను కొందరు మంగోలు నాయకులు జాతీయ భావపూరితులున్నారు. ఈజాతీయ భావము నూతగొని జపాను చీనా రష్యాల కడ్డముగా వారిని నిలబెట్ట వచ్చును. పశ్చిమ మంచూరియా, లోపలి మంగోలియా, మంగోలియను రిపబ్లికు కలిస్తే మంగోలియా దేశమగును. జెహోలు, సొంగాను అను రెండురాష్ట్రములు, మంగోలియాకు చెందినవి. అప్పుడే ఖానిని మంచూకో రాష్ట్రములోని అయిదు జిల్లాలలో ఒక భాగముక్రింద మార్చుకొనినది. చీనానుంచి మంగోలియాకు యెవ్వరునూ పోకుండా రహదారీ ప్యాసుల సిష్టమును జపాను పెట్టినది. జపాను సేనలకు తెలియపరచకుండా ఆభాగముల ద్వారా రాకపోకలెవ్వరికిని సాధ్యము కాకున్నవి.

హోపేయినుండి చీనాగవర్నరును తీసివేయవలెననిన్నీ, క్యూమింటాంగుతో దానికి సంబంధ ముండకూడదనిన్నీ, అక్కడ జపాను ప్రతికూలప్రచారము చేయరాదనిన్నీ 1935 లో జపాను చీనాకు సందేశమును పంపించినది. హోపేయితో సంబంధ ముంచుకొనని చీనాచేతులు కడుగుకొని జపాను విజయమును స్థిరపరచినది. చాహారునుంచి కూడా చీనాగవర్నరును తరిమి జపాను తన గవర్నరును పెట్టినది. ఈ రెండురాష్ట్రములతో తక్కిన మూడురాష్ట్రములను చేరి వేరే స్వతంత్రరాష్ట్రముగా కేటాయించవలెనని జపాను చీనాకు 1935 సెప్టెంబరులో ఒకసందేశము నంపినది. ఈ రాష్ట్రమును “కమ్యూనిష్టు

ప్రతికూల ఉత్తరచీనా స్వతంత్ర రిపబ్లికుసభ" అధికారము క్రింద నుంచవలెనని కోరినది. నవంబరు 23 వ తేదిని ఇందుకై యుద్ధమునకు కూడ దిగినది. కాని కొందరు కర్షకులు పన్నీయమని తిరగబడుటవలన జపాను కొంచెము శాంతించి వెనుకకు తగ్గినది. పీపింగు, టీన్ట్సిను మొదలగు నగరముల ప్రజలు చీనా పక్షపాతులే యైనను జపాను సహాయములేనిదే తాము నెగ్గలేమని తక్కిన మూడురాష్ట్రముల గవర్నరులకును తెలియవచ్చినది. కనుక ఈ అయిదురాష్ట్రములును నేడు చీనానుండి యింకా సంపూర్ణముగా స్వతంత్రములు కాకున్నను చీనాకందు పలుకుబడి లేదనియు జపాను చెప్పినట్లుగా ఆడి జపానుకు లొంగియుండుచున్నవనియు విశదమగుచున్నది.

## *** మంగోలియా చరిత్ర ***

మంచూకో దేశమునకు పడమరను రెండు దేశములున్నవి. దక్షిణభాగమునకు లోపలి మంగోలియా అనియు, ఉత్తరభాగమునకు వెలుపలి మంగోలియా లేక మంగోలియన్ రిపబ్లికు అనియు పేర్లు. ఈ రెండింటికిని చాలా భేదములున్నవి. మంచూకో రాజవంశమువారు మొట్టమొదట దక్షిణభాగముతో స్నేహముచేసి ఉత్తరభాగమును కూడా బెదిరించి చీనానంతటిని జయించి ఒక సామ్రాజ్యముగా కొంతకాలము వరకును పరిపాలించిరి. ఈ విధముగా 1911 వరకు ఉండెను. 1911 లో చీనా రిపబ్లికు స్థాపించబడగానే ఉత్తరమంగోలియా

తాను వేరే రిపబ్లికుగా ప్రకటించుకొనెను. లోపలి మంగోలియా మీద చీనా అధికారము కలిగి యుండగోరెనుగాని అది సాగలేదు. కనుక ఈ రెండు రాష్ట్రములును అప్పటినుండి చీనాతో సంబంధము లేక స్వతంత్రముగానే ఉన్నవి.

క్రమక్రమముగా ఉత్తరమంగోలియాకు చీనాతోకంటె రష్యాతోనే సంబంధము ముదరజొచ్చెను. ఈ దేశమునకు ఉర్గా నగరము రాజధాని. రష్యా సహాయముతో ఇక్కడ శాంతి నెలకొనెను. మధ్యయుగమునాటి జమీందారీ తత్వము వదలిపోయెను. పశువుల మందలు పెరిగెను. 1911-15 మధ్యను జారులు 5 మిలియను రూబుల్సు మంగోలియాకు బదులిచ్చి బాగుచేసిరి. జపాను, చీనా కూడా తిరిగీ మంచిమాటలతో మంగోలియాను తమలో చేర్చుకొనగోరినవి కాని సాధ్యము కాలేదు.

వెలుపలి మంగోలియాలో చీనా జనరలు హ్సూ అను నతడు 1919 ప్రాంతమున కొంత భయంకరదారుణ పరిపాలనమును ప్రారంభించెను. కాని అంగెర్ను స్టెర్ను బర్గు అను ఒక్క పిచ్చిప్రభువు ( మేడ్ బారన్ ) ఆ సమయమున లేచెను. అతను జెంఘిస్ ఖాను వంశీయుడు. లోపలి, వెలుపలి మంగోలియాలను కలిపి మంగోలియా సామ్రాజ్యముచేసి "ఆసియా వాసులకు ఆసియా" ఉండవలెనని అతను కొంత అలజడిచేసెను. జపాను ఇతనికి చాలాసాయమును కూడా చేసెను కాని మూడు నెలలు దాటకుండా ఇతని పిచ్చిపరిపాలన మంతయుముగిసెను.

చీనా జనరలు హ్సు క్రిందను, మంగోలియా ప్రభువు అంగెర్న్ స్టెర్న్ క్రిందను పీడితులైన ప్రజలందరును మంగోలియను ప్రజాపక్షమును స్థాపించిరి. ప్రభుత్వమును కూడా నెలకొల్పిరి. పిచ్చిప్రభువును, చీనా జనరలును కూడా ఓడించినవారు వీరే. వీరికి రష్యా సోవియటుప్రభుత్వము సహాయమొనరించెను. చీనాప్రభుత్వము మంగోలియాను తనక్రిందనుండి విడతీయరాదని సోవియటు ప్రభుత్వమునకు అర్జీపెట్టుకొనెను. సరే చీనాక్రిందనే అది ఉండనీ అని రష్యా ఊరకొనెను. అయినను మంగోలియా రిపబ్లికుపై చీనాకు నిజమైన యెట్టిఅధికారమును లేదు. ఈ దేశప్రజలలో చాలామందిది బౌద్ధమతము. వారు సజీవబుద్ధుని (లివింగుబుద్ధ) పూజింతురు. కనుక బౌద్ధలామాకు కొంత మతాధికారమున్నను, నిజమైన పరిపాలకులు మంగోలియను ప్రజాపక్షమువారే. 1924 వరకు ఒకబుద్ధుడు చస్తే మరియొక బుద్ధు నెన్నుకొనుచుండిరి కాని అప్పటినుండి ఆబుద్ధుని అనుచరులకు కాస్త ఆస్తి విడచిపెట్టి తిరిగీ బుద్ధుని యెన్నుకొనుటె మానిరి.

మంగోలియా రిపబ్లికు కాకముందు ఆ దేశవర్తకమంతయు చీనావారి చేతులలో నుండెను. చీనావారు వారికి సరుకులరువిచ్చి అప్పులలో ముంచి పీడించుచుండిరి. రిపబ్లికు రాగానే ఆ అప్పులన్నీ రద్దుచేసినది. సహకారవ్యాపారము వృద్ధియైనది. వెలుపలి మంగోలియాలో ఉన్నంత జాతీయత లోపలి మంగోలియాలో కాని మంచూకోలో కాని లేదు. ఇక్కడి పాఠశాల

లలో మంగోలుభాష, సేనలు మంగోలియా సేనలు, ఉద్యోగస్థులు మంగోలియనులు, వ్యవహారములు మంగోలియాకు లాభప్రదములు: రెయిల్వేలు మొదలైనవి మంగోలియా స్వాధీనములో ఉన్నవి. రష్యా తూర్పుదేశ అంతర్వ్యవహారములలో ఎట్టి జోక్యమును కలిగించుకొనదు. పరిశ్రమలు ఆధునిక పద్ధతులతో నడుచుచున్నవి.

దీని కంతకును కారణము రష్యాకు సామ్రాజ్యతత్వ దురాశలు లేకుండుటే. 1925 లో టర్కీతోను, 1926 లో ఆఫ్గనిస్థానముతోను, 1927 లో పెర్షియాతోను పరస్పరస్నేహము, ఆక్రమణవిరుద్ధము అయిన ఒడంబడికలను చేసుకున్నది. మంగోలియా రష్యాచేతిలో కీలుబొమ్మరాజ్యము కాదు. మంగోలియా రష్యాకు లొంగివున్నకంటె స్వతంత్రమై వుంటేనే రష్యా యొక్క తూర్పు దేశవ్యవహారనీతి కెక్కువ అనుకూలము. 1933 లో రష్యా బలవంతమై యుంటే జపాను మంచూకోను స్వాధీనము చేసుకొనలేకుండెడిదట. మంచూకో స్వాధీనమైనంతమాత్రమున జపాను మంగోలియా రిపబ్లికుమీద సులభతరముగా దాడి వెడలగలుగు ననుకొనుట కల్ల. మంగోలియాకు రష్యాపూర్ణముగా అండనిలచి యున్నదిగనుకనే జపానుఆటలు సాగకున్నవి. మంగోలియా సరిహద్దులలో జపాను ఎన్నో పితూరీలు లేపినదికాని దండయాత్రకు పూనుకొనలేకున్నది. జర్మనీ రష్యామీదికి దాడి వెడలినను, జపాను దక్షిణచీనా, మధ్య చీనాలమీదికే తగులునుకాని మంగోలియా మీదికి వెళ్లగలుగునేమో సందేహమే.

## *** చియాంగుకాయ్ సంకల్పములు ***

చియాంకుకాయ్ షేకు నేడు చీనాకు డిక్టేటరు. నాంకింగు రాజ్యస్థాపకుడు. బూర్జువా వర్గమున కధినాధుడు. చీనా ఆయువుపట్టులన్నియు అతని స్వాధీనములో ఉన్నవి, నిజమే. కాని జపాను కతను లొంగిపోవుచుండుట ఆశ్చర్యము. అతనిలో జాతీయతత్వమునకు లోపమున్నదని యెవ్వరును అనలేరు. రష్యాసహాయముతో జపానును కొట్టుటకాని, జపాను సాయముతో రష్యా నోడించుటకాని చీనా జాతీయవాదులకు సరిపడదట. నానాజాతి సమితివారు చీనా నుద్ధరింతురేమో అన్న ఆశ కొంతకాల ముండెడిదికాని అది నిరాశయైనది. జపానుతో తాను డీకొనలేనన్న కారణముతప్ప చియాంగుకాయ్ షేకుకు జపాను పక్షపాతముకాని ఆశకాని యేమీలేదని చెప్ప వచ్చును. అతనికి కావలసినదంతయు స్వతంత్ర చీనారాజ్యము. దీనికి భంగముగా జపాను యెన్నికార్యము లొనరించుచున్నదో, రష్యా పక్షపాతియగు చీనా కమ్యూనిష్టుపార్టీ అన్ని అవకతవకలు చేయుచున్నదని అతని విశ్వాసము. ఇల్లు చక్కపడనిదే పైవారిని తడుమలేమని అతని వ్యవహారనీతి. ఈకారణమున అతను తన ప్రయత్నములను జపాను మీదకంటె చీనాకమ్యూనిష్టు పార్టీమీదకూడ యెక్కువగా కేంద్రీకరించుచున్నాడు: పోనీ చీనా కమ్యూనిష్టుల దన్నుతో జపాను మీద తగులుదమన్నను, ఈ కమ్యూనిష్టులు అంతవరకే అత

నితో స్నేహముచేసి, తరువాత చీనాను రష్యా కమ్యూని జముకు ధారపోయుదురని అతని భయము. ఈ కమ్యూనిష్టుల సహాయముతో అతను జపాను నోడించగలుగునా లేదా అన్నది సందేహాస్పదమే యైనను, ఈలోగా చీనా అంతయు కమ్యూనిష్టు అగుట నిశ్చయమని అతని ఉద్దేశము.

### *** చీనా నట్లు చేయుట అతనికిష్టము లేదు ***

ఈలోసుగు చూచుకొనియే జపాను మంత్రి హిరోటా మూడు విషయములతో కూడిన ఒక డిమాండును చేసెను. చీనాలో కమ్యూనిజము లేకుండా చేయుటకు చీనా జపానులు రెండును పూనవలెను. అనగా యీ విషయములో చీనాలో జపాను యెక్కడెక్కడ సేనలు నింపినను అంగీకరించవలెను. ఇది మొదటివిషయము. రెండవది విదేశప్రభుత్వములలో నేయొక్కదానినైనను అణచుటకు రెండవదాని సహాయమును చీనా ఆక్షేపింపరాదు. దీనికర్థము చీనాకు ఒక్క జపానుతో తప్ప మరియే యితరప్రభుత్వముతోను సంబంధముండరాదనియే. అనగా చీనా విదేశవ్యవహార నీతియంతయు జపాను స్వాధీనములో నుండవలసినదే. మూడవది చీనా జపాను మంచూకోలు పరస్పరార్థిక సహకారముతో వర్తించుచుండుట. అనగా మంచూకో నాణ్యములు తక్కిన చీనా అంతటిలో చలామణికావలెననియే. ఇట్లుచేసినచో చీనాయెల్లయు అనతికాలములో జపానుకు వలసరాజ్యముకంటెను కనిష్టమగును.

నానాజాతి సమితి ఆశ చీనాకు లేకున్నచో చీనా దీని నంగీకరించుటా మానుటా యనునదియే చీనాసమస్య. ఈ కారణమునల్లనే జపాను యెన్నిముక్కలు కోసుకొనుచున్నను నాంకింగుప్రభుత్వము సాధ్యమైనంతవరకు ప్రతిఘటించి, వీలు తప్పితే అంగీకరించవలసిన గతి పట్టుచున్నది. ఈ పద్ధతి యిష్టములేక నేఫ్యూకనులో విప్లవములేచి కమ్యూనిష్టుప్రభుత్వము నెలకొల్పబడినది. కాని అది మూడుమాసములు మాత్రమే జీవించి అంతరించినది. అయినను 1932 నాటికి అనేకరాష్ట్రములలో శాంతముగా సోవియటుప్రభుత్వము నెలకొల్పబడినది. చీనాలో యే భాగమునందు సోవియటుప్రభుత్వము స్థాపించబడినను దాని నణచివేయుదునని జపాను భీష్మించి నాంకింగు ప్రభుత్వము సహాకారము చేయవలెనని నిర్బంధించుచున్నది. నాంకింగు ప్రభుత్వము ఇందుకు టంగుకూ ఒడంబడిక (1933 మే) ద్వారా అంగీకరించి జపానుకు సాయముచేయుచున్నట్లే మనము గ్రహింపవచ్చును. ఒడంబడికలన్నీ అతిరహస్యముగా జరుగుచున్నవిగనుక యే సంగతిగాని తెలిసికొనుటకు సాధ్యము కాదు.

***** విద్యార్థి ఉద్యమములు *****

చీనా విద్యార్థులకు కళాశాలలలో జపాను ప్రతికూలభావములు బోధింపబడుచున్నవి. ఉత్తరచీనా, చీనానుండి స్వతంత్రమగుట కాని జపానుప్రతిభ అక్కడ హెచ్చుచుండుట కాని వీరికిష్టములేదు. పీపింగులో 1500 మంది విద్యార్థులు

సమ్మెకట్టి జపానుకు ప్రతిఘటనమును ప్రకటించిరి. టీన్‌స్టిన్ నగరవిద్యార్థులు వీరికి తోడైరి. ఇంకెందరో విద్యార్థులుకూడ వీరితో కూడిరి. ఈ ఉద్యమము కళాశాలల నుండి హైస్కూళ్లు మిడిలుస్కూళ్లకు కూడా వ్యాపించినది. చీనా అంతటను ఒకటే కేకలు:

(1) ఉత్తరచీనా విడిపోవరాదు.

(2) ఉత్తరచీనా పౌరులకు సాయముచేయవలెను.

(3) చీనాకు ప్రతికూలమైన రాయబారములను నిరాకరించవలెను.

(4) నాంకింగు ప్రభుత్వము విదేశముల దాడి నెదుర్కొనవలెను.

(5) చీనాయంతయు సంయుక్తము కావలెను.

(6) చీనాలో ఒక అంగుళము మేరయైనను విదేశీయులకు లోబడరాదు.

1936 జనవరి 15 వ తేదిని చియాంగు కాయ్‌షేకు కాలేజీ ప్రొఫెసర్లు, స్కూలుమేష్టర్లు మొదలగువారిని పిలిపించి వారికి సంగతి సందర్భములెల్లయు బోధపరచెను. విద్యార్థులు కొంతవరకు సమాధానపడినట్లు కనిపించిరి. కాని వారిప్రశ్నల కన్నింటికిని చియాంగుకాయ్‌షేకు సరియైన సమాధానములను చెప్పక తనశక్తి నంతటిని కమ్యూనిష్టుల నణచుటయందే కేంద్రీకరించుచుండుట చేత వారిద్వేషము క్రమేణా మరింత వృద్ధియైనది—చియాంగుకాయ్‌షేకు సరియైన సమాధానములను చెప్పకతప్పదు.

## *** పాశ్చాత్య ప్రభుత్వముల వైఖరి ***

జపాను ఈవిధముగా చీనా నాక్రమించుచుండగా పాశ్చాత్యప్రభుత్వము లేమిచేయుచున్నవి ? గ్రేటుబ్రిటను తాను స్వతంత్రముగ నెట్టిచర్యయు తీసుకొనదు. నానాజాతిసమితి ద్వారా మాత్రమే అదియేమైనను చేయగలదు. నానాజాతి సమితిలో తగిన బలము కాని అయికమత్యము కాని లేదనుట విశదము. అమెరికా సంయుక్తరాష్ట్రములకు జపాను ఆక్రమణలు ఇష్టములేదు. అయినను ఈ వ్యవహారములను పైసలు చేసుకొనవలసినది చీనావారే కనుక తాను యెక్కువ ప్రమేయము కలిగించుకొనదు. చీనాపౌరుల మీదనే అది ఆశపెట్టుకొని కూర్చున్నది. జర్మనీ జపానుతో ప్రత్యక్షముగా సంధియే చేసుకొన్నది. సోవియటు తత్వమునకు ఇవి రెండును సమాన విరోధులు.

నాంకింగుప్రభుత్వము బ్రిటనునుండి 200 మిలియనుల పౌనులను ఋణముగా కోరెను. కాని జపాను కిది యిష్టము లేని కారణమున యేమి కొంపములుగునో అని గ్రేటుబ్రిటను ఇయ్యలేదు. జపానుఅంటే బ్రిటనుకు బెదురు లేకపోలేదు. ఆ బెదురువల్లనే బ్రిటను పసిఫిక్కుదీవులలో సింగపూరును బలపరచుచున్నది. దీనికి ప్రతిహతముగా జపాను సయాములో క్రాకెనాలును త్రవ్వించి బలపరచుచున్నది. ఇంతవరకు బ్రిటనువైపు చూచుచున్న సయాము 1931 నుండి జపానువైపు

తిరిగి పెట్టుబడి, యంత్రచాతుర్యము, పడవలు, సబ్మెరెయిను లను సేకరించుచున్నది. వాషింగ్టను ఒడంబడిక, కెల్లాగు ఒడం బడికల నన్నింటిని జపాను తిరస్కరించిన దనుట నిస్సంశయము. అమెరికా మన్రోసిద్ధాంతమునకును, జపాను మన్రోసిద్ధాంతము నకును హస్తిమశకాంతరమున్నది. అమెరికాసిద్ధాంతము, ఇతర తెల్లజాతులు లాటిను అమెరికాలోకి రావలదనిమాత్రమే శాశించుచున్నది. జపాను సిద్ధాంతము జపాను చీనా నాక్ర మింపవచ్చుననియు ఇతరదేశములు అందులో ప్రమేయము కలుగజేసుకొనరాదనియు నిషేధించుచున్నది.

రష్యా కూడా అమెరికా బ్రిటనులకు సహాయము కాక పోతే అవి యుద్ధరంగములోనికి దిగవు. రష్యాకు విదేశాక్ర మణ వాంఛలేదు. కనుకనే జపాను యెంత తుందుడుకుపడు చున్నను రష్యా ఊరకొనుచున్నది. జపానుతో స్నేహము కొరకు రష్యా, చీనా తూర్పురెయిల్వేను జపాను కమ్మివేయుట కంగీకరించెను. జపాను కొనుక్కొనుటకు నిరాకరించి అల్లరులు చేయుచున్నది. జపాను ఒక్క రెయిల్వే లయినుతో తృప్తిపొం దదు. మంచూకో సరిహద్దులను పొడిగించుటయే దాని సంక ల్పము. రష్యా జపానులు రెండును సరిహద్దురాష్ట్రములలో అనంతమగు సేనలను దింపుచున్నవి. వ్లాడివస్టకువద్ద కూడ రెండుదేశములను తమ నౌకాబలములను కేంద్రీకరించుచు న్నవి. ఎప్పుడో ఒకనాడు నౌకా వైమానిక సైనిక యుద్ధము రాకమానదని పెక్కుఱు ఊహించుచున్నారు. ఇదివరలో

ఐరోపాలో యుద్ధముజరిగితే జపాను బాగా జుబ్బుకొనఁగలిగి నది. ఇప్పుడు వచ్చేది ఒక్క ఐరోపాయుద్ధమే కాక దూరపు ప్రాగ్దేశయుద్ధము కూడా అగును గనుక జపాను అందులో మునిగిపోవునని పాశ్చాత్యదేశము లూహించుచున్నవి.

## *** 1937 యుద్ధము ***

ప్రస్తుతము ఉత్తరచీనాలో చీనా జపానులకు యుద్ధము నడచుచున్నది. పీపింగు, టీన్సిలను మొదలగునగరముల నుండి చినా సేనలు తొలగిపోవలెనని జపాను ప్రకటించెను. చీనాసేన లట్లు తొలగలేదు. ఆమిషమీద జపానుసేనలు చీనాసేనల నెదిరించినవి. చీనాసేనలు పీపింగువద్ద ఒక దేవాలయములో నికి తరుమబడినవి. బ్రిటను రాయబారులు అపాయమునుండి తప్పుకొనుటకు తాపత్రయము పడుచున్నారు. చీనా సేనలకు జనరలు సంగుచయను అధికారి. అతనికి నాంకింగుప్రభుత్వము కావలసిన సహాయము నెల్లచేయుచున్నది. టంగుచౌనగరము వద్ద 500 చీనావారు మరణించిరి. టెలిగ్రాము తీగలు తెంచి వేయబడుటచే అక్కడివార్తలు స్పష్టముగా బయటకు రాకు న్నవి. ఫ్రాన్సు, బ్రిటను, అమెరికాదేశములు శాంతికొరకై ప్రయత్నించవలసినదని చీనా జపానుప్రభుత్వములకు సందేశ ముల నంపినవి. అమెరికా జపానుకు తొమ్మిదిరాజ్యముల ఒడం బడికప్రకారము వర్తించుమని కబురుచేసినది.

నుండి వాల్జి మోస్టాక్ అను ప్రదేశం పొడుగునను ట్రాన్సు సైబేరియను రైల్వే అను పేరిట రైలుమార్గము వేసుకొనిరి. దీనికే తూర్పు చైనా రైల్వే అని పేరుంది. రష్యాలో కలిగిన విప్లవంవల్ల సోవియట్టు రష్యాగా మారినతర్వాత రష్యావారికి మంచూరియాలో నున్న అధికారం అంతటిని వదలుకొనెను. ఈ సందర్భంలో ఈ రైల్వే లైను నంతటిని సోవియట్టు రష్యా వారు మంచూకో ప్రభుత్వమునకు అమ్మివేసిరి. జపానువారు మంచూకో అంతటిలోను రైళ్లనువేసి ఒకవైపున రష్యాసరిహద్దులను కాపాడుకొనుటకున్నూ మరోవైపున జపానుతో సులువుగా రాకపోకల ఏర్పాట్లకున్నూ తగిన సౌకర్యాలను చేసుకొనిరి.

మంచూకోను చైనా ప్రభుత్వంనుండి విడదీయుటకు జపాను కృషిచేసింది. మంచూకో చైనానుండి విడిపోయింది. ఆవిడిపోయిన ప్రదేశానికి ప్రత్యేక ప్రభుత్వం ఏర్పడింది. ఆఏర్పడిన మంచూకో ప్రభుత్వం జపాను అధికారం క్రిందనుంటూ ఆమంచూకో ఆర్థికసౌకర్యాలకు జపానే పెట్టుబడిపెట్టుతూ ఆవిధంగా చైనాలో ఈమంచుకో భాగాన్ని జపాను ఆక్రమించి ఒకవైపున సోవియట్టు రష్యానుండి జపాను సామ్రాజ్య తత్త్వానికి ముప్పురాకుండా జూచుకుంటోంది. మరోప్రక్కను మంగోలియా రాష్ట్రాలలో జపాను తన సైన్యమునువుంచి క్రమేణా చైనాను కబళించాలనుకుంటోంది.

## *** చైనాలో మూడు ప్రభుత్వాలు ***

ప్రస్తుతం చైనాలో మూడురకాల అధికారాలున్నాయి. ఒకటి నాన్కింగు; రెండు కాంటన్; మూడు సోవియట్టు ప్రభుత్వాలు. నాన్కింగు ప్రభుత్వమే పెద్దదిగా ఉంది. దీని తర్వాత సోవియట్టు పెద్దది. కాంటన్ ప్రభుత్వం చిన్నది. కాంటన్ ప్రభుత్వం కీ॥ శే॥ సన్‌యట్టుసేనుయొక్క పద్ధతితో కూడిన ప్రజాస్వామ్య పరిపాలన కావాలంటుంది. నాన్కింగు ప్రభుత్వంలో ప్రస్తుత అధికారులు జపాను ధాటీకి ఆగలేక ఏదో రీతిని జపానుతో సఖ్యత చేసుకోవాలంటూవుంటే అక్కడున్న యువకబృందానికి అది యిష్టంలేనందున యీ వుభయులకు యీరీతి అంతఃకలహాలున్నాయి. సోవియట్టులున్నచోట కార్మిక కర్షక ప్రభుత్వాన్నే బలపరచుకుంటూ మిగత యీ నాన్కింగు, కాంటను ప్రభుత్వాలకు ప్రాకించి ఏక సోవియట్టు చైనాగా చేయాలనుకుంటున్నారు. చైనాలోని సోవియట్టులకు సోవియట్టు రష్యాయొక్క ఆంతరంగిక బలంవుందని సోవియట్టు రష్యాపై సామ్రాజ్యతత్త్వంతో కూడిన జపానుకు లోపల కోపంగాఉంది. సోవియట్టు రష్యాలోని సామ్యవాద తత్త్వం ప్రక్కనున్న జపానులోనికి ప్రాకితే జపానుయొక్క సామ్రాజ్య ప్రాబల్యమునకు ముప్పుకలుగుతుందను భయంతో చైనానంతటిని జపానుయొక్క సామ్రాజ్యంలోనికి తీసుకొని రష్యాను అణచివుంచాలని జపానుకు ఉంది. చైనా స్వాతంత్ర్య

మును కాపాడుటలో లీగ్ ఆఫ్ నేషన్సు (అంతర్జాతీయసంఘం)
యిదివరలో సహాయపడలేదు. అందువల్ల లీగ్‌పై చైనాకు
మోజుపోయింది. ఇంతకూ నాన్కింగు, కాంటన్, సోవియట్టు
ప్రభుత్వాలు మూడూ ఏకమైతే ఏకొద్దో జపానుయొక్క
సైనికబలాన్ని అడ్డుకొనగలదేమోగాని అటుల లేనంతవరకు
చైనా జపానుకు లొంగక తప్పదేమో అనిపిస్తోంది.

ఇంతకు చైనాలో పాశ్చాత్యులలో బ్రిటిషు, అమెరికా,
ఫ్రెంచి వారికిన్ని తూర్పుననున్న జపాను అధికారానికి హక్కు
లున్నాయి. ఈ నాలుగు అధికారముల మధ్యను చైనా స్వాతం
త్ర్యంగా నుండడానికి నలిగిపోతోంది.

### *** చైనా బలహీనత—నాన్కింగు గవర్నమెంటు ***

1644 లగాయితు 1911 వరకు చైనాలో సరియైన
ప్రభుత్వంలేక (కేంద్రప్రభుత్వం) ఎవరు బలవంతులో అట్టివారి
అధికారంలో తలోకాస్తా వుంటూవుండేది. ఇందువల్లనే బ్రిటిషు
వారు 1842 లో చైనాకు నల్లమందు వర్తకంచేయుటకు వచ్చి
చైనారాజులతో పోరాడి వర్తకానికి హక్కులను సంపాదించు
కొనిరి. చైనావారు నల్లమందువేస్తారు. అందువల్ల చైనావారికి
బ్రిటిషువారు నల్లమందునమ్మి లాభాలు సంపాదించుటకు
ప్రారంభంలోవచ్చి క్రమేణా చైనాలోనున్న ముడిపదార్థాలను
బ్రిటిషువారు తీసుకుపోవుటకు రైల్లు, బ్యాంకులు మున్నగు
వాటికి బ్రిటిషువారే పెట్టుబడిపెట్టి ఆరీతిగ చైనా ఆర్థిక రాజ

కీయ సమస్యలను బలహీనంగాచేసి, బ్రిటిషు అధికారాన్ని హెచ్చుచేసుకున్నారు. బ్రిటిషువారు చైనావారిని వారి విశ్రాంతి స్థలములలోనికి (పార్కులు) క్లబ్బులలోనికి రానియ్య లేదు. చైనావారు బ్రిటిషువారికి బానిసలే అనునట్లు సాంఘికంగా జూచేవారు. ఇండియాకు మొదట వర్తకానికివచ్చి క్రమేణా రాజ్యాన్ని సంపాదించినట్లే చైనాలోనికీ యీబ్రిటిషు వారు ప్రవేశించిరి. డాక్టరు సన్‌యట్టుసేను నాయకత్వంలో 1911 లో చైనా ప్రజాస్వామిక ప్రభుత్వంగా ఏర్పడెను. దీనికి కాంటన్ ప్రదేశము ముఖ్యస్థానముగ నుండెను. కాంటన్ దక్షిణాన ఉంది. ఉత్తరాన పెకింగు ముఖ్యస్థానముగ నుండెను. మహాసంగ్రామ సమయంలో (1614–18) జపానువారు పెకింగులోనున్న అధికారులను బెదరించి కొన్నిహక్కులను చైనాలో సంపాదించుకొనిరి. 1921 లో డాక్టరు సన్‌యట్టుసేను అమెరికా, బ్రిటను దేశములునుంచి చైనాను జపాను మ్రింగకుండా నుండుటకు సహాయము పొందుటకు యత్నించగా అయత్నంలో విఫలమయ్యెను. అపుడు లెనినుతో సంప్రతించగా యీ వుభయుల సంప్రతింపులలోను చైనా పూర్తిగా సోవియట్టు రష్యాను అనుకరించ వీలులేదనియు కాని ఆపద్ధతులనే చైనాయొక్క సాంఘిక, ఆర్థిక పరిస్థితులనుబట్టి మార్చుకుంటూ అవలంబించుటకున్న ఏర్పాట్లు జరిగెను. దీనితో డా॥సన్‌యట్టుసేనును పాశ్చాత్యులు నమ్మలేదు. జపానుకు సోవియట్టుతత్త్వం యిష్టంలేదు; గాన మరింత విరోధం హెచ్చెను. కాని చైనాలో ఈ వుభయుల

సంప్రతింపులవల్ల చైనా స్వాతంత్ర్యమునకు కొన్ని కట్టుదిట్టాలు సైనిక, రక్షణశాఖలలో ఏర్పాట్లు చేసుకొనగలిగిరి. డా॥ సన్నియటుసేను 1925 మార్చిలో చనిపోయెను. దానివల్ల చైనాలో మరల ఐకమత్యము చెడిపోయెను. దీనివల్ల పెకింగునందున్న అధికారుల ప్రాబల్యంవలన నాన్కింగు ప్రదేశము 1927 ఏప్రియలులో నాన్కింగు ప్రభుత్వమునకు ప్రధాన పట్టణముగ ఏర్పడెను. సోవియట్టులకు కౌఇంగుటాంగు ముఖ్యప్రదేశము. ఇదే సన్నియట్టు సేనునకు కూడా కాంటన్ గవర్నమెంటునకు ముఖ్యస్థానముగ నుండెను. 1927 లోని నాన్కింగు ప్రభుత్వము అనగా చాంగిషేకు అనువాడు డా. సన్ యట్టుసేను మరదలను వివాహం చేసుకొనెను. డా॥ సన్ యట్టుసేనుకు తన భావమరిదికి మంత్రిత్వ మిచ్చెను. ఈరీతి సంబంధంతో డా॥ సన్ యట్టుసేను అనుచరులలో విభేదం కలిగించి చాంగిషేకు తన నాన్కింగు ప్రభుత్వాన్ని పెద్దదిగా చేసుకొనెను. ఈతడు వర్తకులకు భూస్వాములకు రక్షణకర్తగానుండి కార్మిక కర్షకుల ప్రాబల్యాన్ని అణచుచుండెను. ఈ కారణంవల్ల యీనాసి ప్రభుత్వాన్నే విదేశీయ ప్రభుత్వాలు అంగీకరించి బ్రిటను, బెల్జియం, అమెరికా, సంయుక్తరాష్ట్రాలు మున్నగు రాజ్యాలవారు యీ నాన్కింగు ప్రభుత్వంతో వర్తకపు టొడంబడికలు వగైరాలు చేసుకొన్నారు. లీగ్ ఆఫ్ నేషన్సునకు యీ నాన్కింగు ప్రభుత్వమే ప్రతినిధులను పంపుచుండెను.

చైనాలోని మిగతా కాంటన్, కౌఇంగుటూంగు ప్రభుత్వాలకు అనగా డా॥ సన్ యట్టుసేను అనుచరుల ప్రభుత్వానికి, కౌఇంగుటూంగు సోవియట్టు అనుచరుల ప్రభుత్వానికి యీ నాన్కింగు ప్రభుత్వం లోబడదు. అందువల్ల యీ రెంటిని అణచుటకు నాన్కింగు ప్రభుత్వం ధ్వజం ఎత్తుతో వుండడంవల్ల అంతంః కలహాము లున్నాయి. నాన్కింగు ప్రభుత్వాన్ని ఎదుర్కొనుటకు నాన్కింగు, కౌఇంగుటూంగు ప్రభుత్వాలు రెండున్ను 1931 లో ఏకమై యత్నించగా ఆయత్నంలో కొంత సఫలం కొంత విఫలం కలిగింది. చైనాలో హుఫే రాష్ట్రములోను, హూనన్ రాష్ట్రంలో చాలచోట్లలోను సోవియట్టు ప్రభుత్వం చాలా కట్టుదిట్టాలతో ఏర్పడి అభివృద్ధి మార్గంలోనే ఉంది. ఈ భాగాల సరిహద్దులలో "ఇక్కడ నుంచే చైనా సోవియట్టు గవర్నమెంటు ప్రారంభం" అను గుర్తుగల సైను బోర్డులను (వ్రాతమూలకంగా తెలిపే చిహ్నములను) కట్టుకొన్నారు. నాన్కింగు ప్రభుత్వంలో నున్న వారిలో కొద్దిమంది కూడినపక్షం సోవియట్టునకు హెచ్చుమందితో కూడిన పక్షం నాన్కింగు ప్రభుత్వంతోటి సంబంధం పెట్టుకుంది. మొత్తానికి యీకాంటన్ ప్రభుత్వం నాన్కింగు ప్రభుత్వంతో స్నేహంగా వుంటూ ఒకరికి మరొకరు తోడ్పడుతున్నారు.

నాన్కింగు, కాంటన్ గవర్నమెంటులు ఒకటే అనుకుందాము. ఈవుభయులు ఏకమైన ప్రభుత్వంలో వృద్ధనాయ

కులకు జపానుతో సఖ్యము చేసుకోవాలనియు యువకబృందానికి సంపూర్ణ స్వాతంత్ర్య పరిపాలనలోనే వుండాలని అంతఃకలహా లున్నాయి. నాన్కింగు గవర్నమెంటు తత్త్వం కార్మిక కర్షక ప్రభుత్వానికి వ్యతిరేకమున్నా ధనికవర్గముతో కూడిన ప్రజాస్వామ్య పరిపాలనకు అనుకూలముగను ఉంది. ఇట్టి స్థితిలో జపాను సమయందొరికినప్పుడల్లా యీనాన్కింగు ప్రభుత్వాన్ని బెదిరిస్తూ బలహీనంచేస్తోంది. దీనినిబట్టి చైనా సమస్య పర్యవసానం మున్ముందు ఏలావుంటుందో వూహింతురుగాక !

(కృష్ణా పత్రికనుండి) 1-7-36

# ఉన్నవి, లేనివి

## వలసరాజ్యాల సమస్య

శనివారపు సుబ్బారావుగారు

(2 అనుబంధము)

ఉన్న దేశాలు లేనిదేశాలు అని 1914—18 యుద్ధానంతరం చరిత్రకారకులు వాడుతున్నారు. ఉన్న దేశాలంటే వలసరాజ్యా లున్న దేశాలు. లేనిదేశాలంటే వలసరాజ్యాలు లేని దేశాలు. (1) గ్రేటుబ్రిటను, (2) ఫ్రాన్సు, (3) అమెరికా సంయుక్తరాష్ట్రాలు, (4) రష్యా, (5) బెల్జియము, (6) హాలండు, (7) పోర్చుగల్ దేశాలు. వీటిలో మొదటి మూడు దేశాలకు వలసరాజ్యాలున్నాయి. అంతేగాక ప్రాపంచకమందున్న అన్ని దేశాలకన్న బాగా బలం గలవయి యున్నాయి. రష్యా దేశము తన సోవియటు తత్వంతో వలసరాజ్యాలకై పాటుబడ గూడదు. అందువల్ల తన దేశాన్నే అన్నివిధాల బంగారంతో నిండివుండే టట్టుగా చేసు కొంటున్నారు. 5, 6, 7, దేశాలు బాగా చిన్న దేశాలు. అయినా వీటికి వలసరాజ్యా లుండడం వల్ల యివికూడా లెక్కలోనికే వచ్చాయి. లేని దేశాలు అంటే (1) జర్మనీ, (2) జపాను, (3) ఇటలీ. ఈ మూడు దేశాలలో

1914—18 యుద్ధంలో జపాను, ఇటలీదేశాలు రెండున్నూ జర్మనీకి వ్యతిరేకంగా ఇంగ్లీషువారితో ఏకమయ్యెను. యుద్ధానంతరమందు వెర్సైల్లీసు సంధిద్వారా జర్మనీని అన్నివిధాల పీల్చిపిప్పిచేసి ఫ్రాన్సు, ఇంగ్లీషువారే హెచ్చుగా పంచుకొన్నారు. వీరితోపాటు సమానంగా ఆపంచుకోవడంలో ఇటలీ, జపానులను జూడనందున యీరెండు దేశాలవారికి బ్రిటిషువారన్నా, ఫ్రాన్సువారన్నా అమెరికావారన్నా లోలోన కొంత అయిష్టం లేకపోలేదు. ఈ అయిష్టతవల్లనే యీ మూడు దేశాలు ఏకమై ఫాసిస్టుతత్త్వంతో సామ్రాజ్యకాంక్షను హెచ్చుచేసుకొని ఇరుగుపొరుగు దేశాలలో లోకువైన వాటిమీద పడుతున్నాయి.

### *** సామ్యవాదము—ఫాసిజము ***

1914—18 యుద్ధపు రోజులలో రష్యాదేశము జమీందార్లు సామ్రాజ్యాధిపతుల ఒత్తిడినుండి తప్పించుకొని సామ్యవాద తత్త్వంతో కూడిన పరిపాలనను ఏర్పాటు చేసుకొనెను. ఈ ఏర్పాటుకు దారితీసిన నాయకులలో లెనిను, ట్రాటస్కీ అనువార్లే ప్రాధాన్యులు. వీరిలో లెనిను చనిపోయెను. ట్రాటస్కీ దేశాంతరగతుడవవలసి వచ్చెను. స్టాలిన్‌నాయకు డయ్యెను. మున్ముందు సామ్రాజ్యతత్త్వం యిక ప్రాపంచకంలో నుండదు, సామ్యవాదతత్త్వం అభివృద్ధి అయితీరునని వీరు చెప్పిరి. వీరు చెప్పినట్లుగానే అంతవరకు లోలోన అణగివున్న సామ్యా

వాదతత్త్వం హెచ్చుగా ప్రచారంలోకి వచ్చి నేడు సామ్యవాదమంటే అన్ని దేశాలలోను బాగా ప్రచారం అవుతోంది. ఈ సామ్యవాదతత్వం ప్రచారంలోనికి వస్తే సామ్రాజ్యకాంక్షతోనున్న జర్మనీ, జపాను, ఇటలీ దేశాలకు వలసరాజ్యాలను సంపాదించుటకు ఆటంకంఅగుననే భయంవుంది.

సామ్యవాదమంటే కార్మిక కర్షకులతో ఏర్పడి వారి ఆర్థిక సాంఘికరీత్యా మానవులంతా ఒకేరీతి సౌఖ్యాలను గౌరవాలను అనుభవించాలనే పరిపాలన అన్నమాట.

వలసరాజ్యాలున్న దేశాలవారికి కూడ సామ్యవాదమంటే భయంవుంది. ఎందుచేత నంటారా వలసరాజ్యముల లోని ప్రజలలో సామ్యవాదతత్త్వం ఎక్కినా, సామ్రాజ్యకాంక్షతోనున్న వారి దేశాలలో సామ్యవాదతత్త్వం హెచ్చినా తమ వలసరాజ్యాలను కోల్పోవలసిన స్థితి ఏర్పడుననే భయం వుంది. ఇందువల్ల ఉన్న దేశాలు లేని దేశాలు సామ్యవాదమంటే అయిష్టతతోనే వున్నాయి. లేని దేశాలైన జర్మనీ, జపాను, ఇటలీ, ప్రజలలో మధ్యరకపు ప్రజలే పరిపాలనను తమ వశంచేసుకొని అటు శ్రీమంతులను, యిటు కార్మిక కర్షకులను తమ అదపు ఆజ్ఞలలో నుంచుకొని శ్రీమంతులచేత ధనమును వెచ్చించుతూ కార్మిక కర్షకులచేత వారిశరీరబలమును వలస రాజ్యాలకొరకు పాటుబడుటకు ఖర్చు పెట్టుచూ ఫాసిస్టు తత్త్వమును అమలులోనికి తెచ్చెను.

## *** జపాను ***

17,18 శతాబ్దములలో జపానులో రమారమి 2½ కోట్ల కన్న హెచ్చుగా జనాభాలేదు. రాజకీయదృష్టిరీత్యా జనాభా హెచ్చుట అవసరమనే ప్రచారం ఆదేశంలో సాగడంవల్ల 1846 లో 3¼ కోటి వరకున్ను 1882 లో 4½ కోటి వరకున్ను 1903 లో 6 కోట్లవరకు 1925 లో 7 కోట్లవరకు పెరిగింది. జనాభాతోపాటు వర్తకపరిశ్రమను విజ్ఞానమును పెంపొందింప జేస్తూ బ్రిటిషువారితో అన్నివిధాల సమానంగా నుంటూ బ్రిటిషువారు పశ్చిమమున బలంగానుంటే జపానువారు తూర్పున బలంగా నుండుటకు యత్నిస్తున్నారు.

జపాను 1891 నుంచి క్రమేణా వారు ఫార్మోజ్, కొరియా, మంచూకో ప్రదేశాలను ఆక్రమించి చైనాదేశాన్ని కబళించుటకు 1931 నుండి గట్టియత్నాలు చేస్తూన్నారు. ఈయత్నాలవల్ల చైనా జపానుదేశాలకు యుద్ధం 1931 నుండి జరుగుతూనేవుంది. అటు రష్యాతో ఢీకొని 1904 లో జపానే జయముగాంచెను. దీనివల్ల జపానుకు రష్యాకు మైత్రి సంభవించలేదు. అందుకు తగినట్లుగా జపానుకుండే సామ్రాజ్య కాంక్షకు రష్యాయొక్క సోవియట్టు తత్త్వం వ్యతిరేకం. ఇందువల్ల యీ రెంటికి బలమైన విరోధమే హెచ్చుఅవుతోంది. చైనాను జపాను దిగమ్రింగడానికి చేసేయత్నాలలో బ్రిటిషువారు జపానును గట్టిగా అడ్డగించలేదు.

### *** ఇటలీ ***

జపాను వలెనే ఇటలీకూడ తనపూర్వపు ఔన్నత్యమును నిలబెట్టుకొనుటకు జనాభాను పెంచుకోవలసి వచ్చెను. 1816 లో ఇటలీలో రమారమి 2 కోట్లు జనాభావున్నారు. అప్పటినుంచి తన జనాభాను యీ దిగువరీతిగ వృద్ధిజేసికొనెను.

| సం॥రాలు | జనాభా | సం॥రాలు | జనాభా |
|---|---|---|---|
| 1872 | 26,801,154 | 1926 | 39,349,000 |
| 1882 | 28,459,628 | 1930 | 40,759,000 |
| 1901 | 32,475,253 | 1933 | 41,806,000 |
| 1911 | 34,671,377 | 1934 | 42,217,000 |
| 1921 | 38,033,000 | 1935 | 42,621,000 |

దామాయిషాను ఏడాదికి 4 లక్షల చొ॥ జనాభాను పెంచగలిగెను.

ఇటలీ తన జనాభాకు తగిన ఆర్థికసౌష్ఠవమును కలిగించుటకు ఆఫ్రికాదేశమును, మహమ్మదీయరాజ్యాలను, క్రమేణ భారతదేశమును కబళించాలనే కాంక్ష పుట్టింది. ఇందుకు తగినట్లుగా ఇటలీని పరిపాలించె మస్సోలినీ నియంత 1935-40 మధ్యమహాసంగ్రామం రాక తప్పదనియు, ఈయిరువదవ శతాబ్దిలో శాంతి అనేది వుండదనియు చాటుచుండెను. దీనికి తార్కాణమే 1936 లో అఫ్రికాలోని అబిసీనియాదేశమును కబళించెను. ఇదివరకే ఆఫ్రికాలో కొన్ని ప్రదేశాలు ఇటలీ

క్రింద వున్నాయి. ఇటలీ యీ రీతిగ సామ్రాజ్యకాంక్షను పెంచుతూవున్నా, అబీసినియాను క్రమింగినా బ్రిటీషు, ఫ్రాన్సు, దేశాలవారు గట్టిగా తమ అదుపు ఆజ్ఞలో ఇటలీని యుంచ లేకపోయారు.

## *** జర్మనీ ***

జర్మనీకి వలసరాజ్యాలకాంక్ష మొదటనుంచీ లేదు. జర్మనీ తన చుట్టుపట్లనుండే దేశాలన్నిటికి ఆధిపత్యాన్ని సంపాదించాలనే కోరికతో వుండెను.

1884 నుండి జర్మనీ దేశములోని ఫాబ్రి అను అతను వలసరాజ్యాలకు ఆందోళన చేయుటకు గ్రంథములద్వారాను, పత్రికలద్వారాను, సభలవల్ల అమిత ఆందోళన చేసెను. ఈ ఆందోళనవల్ల ప్రజలలో అలజడి కలిగింది. దానివల్ల, 1884, 1914 సం॥ మధ్య జర్మనీ ఆఫ్రికాలోను, పసిఫిక్ మహాసముద్రంలో జపాను ఆస్ట్రేలియా మధ్యను కొన్ని వలసరాజ్యాలను బిస్మార్కు పరిపాలనలో సంపాదించెను.

1914-18 మహాసంగ్రామములో సంపాదించిన వలస రాజ్యాలను వెర్సల్లీసు సంధిద్వారా కోల్పోయెను. వీటిని ఇంగ్లండు, ఫ్రెంచివారే హెచ్చుగా పంచుకొన్నారు. వెర్సల్లీసు సంధిలో జర్మనీని, ఆర్థిక, సాంఘిక, రాజకీయంగా బ్రిటీషు, ఫ్రాన్సు, అమెరికావారు క్రుంగిపోవునట్లు జేసిరి. ఆపస్థితిలో

జర్మనీ తనపౌరషమును తిరిగి జూపి ప్రాపంచకంలో తాను కూడ మరో సామ్రాజ్యమునకు తీసిపోనని తెలుపుటకు హిట్లరు నియంతకు 1933 లో పరిపాలన వశపరచెను. అప్పటినుంచి హిట్లరు నియంత వెర్సల్లీసు సంధిద్వారా ఏర్పడ్డ క్రొత్త దేశాలలో, 1 లితూనియో 2 డాన్‌జిగ్ 3 పోలండు 4 జెకోస్లోవియా 5 ఆస్ట్రియా 6 హంగేరీ 7 రుమేనియా 8 యుగోస్లోవియా దేశాలను తనలో ఏకం చేసుకొనుటకు నేడు యత్నించుచుండెను. ఈ దేశాలను జర్మనీ నుండి వెర్సల్లీసు సంధిలో విడదీసి వేరు వేరు దేశాలుగ ఏర్పాటుచేసి అంత ర్జాతీయసంఘంలో ప్రాతినిధ్యం యిచ్చి ఫ్రాన్సు, ఇంగ్లీషు, అమెరికావారు పెట్టుబడి పెట్టి రాజ్యాలను నడుపుకోమని చెప్పిరి. ఇతర దేశాల పెట్టుబడి వీరికి చాలదు. స్వతహాగా అర్థికంగా నిలబడేస్థితిలో లేవు. పైగా ఈ దేశాలలో దిగువ రీతిగ జర్మనీ వారున్నారు.

| | |
|---|---|
| లట్ లియాలో | 75,000 |
| డాన్‌జిగ్ | 360,000 |
| పోలండు | 1,350,000 |
| జెకోస్లోవియా | 3,500,000 |
| ఆస్ట్రియా | 6,300,000 |
| హంగరీ | 600,000 |
| రుమేనియా | 800,000 |
| యుగోస్లోవియా | 700,000 |

* గుర్తులలో 1, 2 అంకెలు మంచూరియాను జయించుటకు ముందు వుండే అంకె 1 వ నెంబరులోను మంచూరియాను జయించక వుండే అంకె 2 వ నెంబరులోను కనబడును.

3 వ అంకె ఇటలీ అబిసీనియాను జయించుటకు పూర్వము 4 వ అంకె ఇటలీ అబిసీనియాను జయించాక వున్న అంకె.

| దేశాలు | అసలు దేశంలో నున్న జనాభా | వలసరాజ్యాలో నున్న జనాభా |
|---|---|---|
| | *** ఉన్నవి *** | |
| గ్రేటుబ్రిటను | 44,888,377 | 451,456,179 |
| ఫ్రాన్సు | 41,834,923 | 63,609,872 |
| బెల్జియం | 8,247,950 | 9,485,091 |
| హాలండు | 8,290,389 | 60,970,239 |
| పోర్చుగల్ | 6,825,883 | 8,913,071 |
| అమెరికా సం॥ రాష్ట్రాలు | 122,775,046 | 15,129,284 |
| యూరోపియన్ రష్యా | 133,769,700 | 32,008,700 |
| | *** లేనివి *** | |
| జపాను | 68,194,900 | (1) * 27,343,675 |
| | | (2) * 61,588,655 |
| ఇటలీ | 42,621,000 | (3) * 2,484,638 |
| | | (4) * 7,984,638 |
| జర్మనీ | 66,044,161 | |

* గుర్తులలో 1 అంకె జపాను మంచూరియాను జయించుటకు ముందు 2 వ అంకె జయించాక 3 వ అంకె ఇటలీ అబిసీనియాను జయించుటకు ముందు 4 వ అంకె జయించాక తెలుపును.

(ఆంధ్రపత్రిక నుండి 11—5—37)

శ్రీఅద్దేపల్లి లక్ష్మణస్వామినాయడుగారిచే సరస్వతీ పవర్ ప్రెస్‌నందు
ముద్రింపబడియె, రాజమండ్రి—705_1937.